తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
శనివారం
13 సెప్టెంబర్ 2025
పేజీలు : 8



Follow :



## త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చి
# రైతులకు న్యాయం చేయాలి

**చౌటుప్పల్ సెప్టెంబర్ 12 (జనంసాక్షి)**
ప్రాజెక్టుల పేరుతో పేదవాళ్ల భూములు ప్రభుత్వాలు తీసుకుంటున్నాయని, భూములకు బదులు వారికి ప్రభుత్వం భూములు ఇవ్వాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం ముందు త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పళ్ళ వెంకట్ రెడ్డి, **మిగతా 7లో**



### సకాలంలో యూరియా దొరకక
# రోడ్డెక్కిన రైతులు
**చంటి బిడ్డలతో తీవ్ర ఇబ్బందులు పడిన మహిళా రైతులు**

**పెన్ పహాడ్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :**
సకాలంలో వరి పంట సాగుకు రాష్ట్ర ప్రభుత్వం యూరియా బస్తాలు అందించాలని రైతులు శుక్రవారం మండల కేంద్రంలోని చీదెళ్ల వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది రోజులుగా యూరియా కోసం పడరాని పాట్లు పడుతున్నామని పనులు వదిలిపెట్టుకొని సహకార సంఘం కార్యాలయం వద్ద పడిగాపులు కాస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన సమయానికి యూరియా అందించకపోతే పంట దిగుబడి తగ్గుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎస్సై కస్తాల గోపికృష్ణ చొరవ చేసుకొని వ్యవసాయ అధికారులతో **మిగతా 7లో**



# పేదల జీవితాలలో వెలుగు నింపుతున్న సీఎంఆర్ఎఫ్
❑ సీఎం రేవంత్ రెడ్డి పర్యటనతో మరింత ఉత్సాహంగా పనిచేస్తా: ఎమ్మెల్యే జారే








**చంద్రుగొండ,సెప్టెంబర్ 12 (జనంసాక్షి):**
మారుమూల గిరిజన ప్రాంతం చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించి ఇందిరమ్మ ఇళ్ళ గృహప్రవేశాలు చేయడం తనకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని అశ్వరావుపేట నియోజకవర్గం మరింతగా అభివృద్ధి చేసేందుకు అవకాశం దక్కిందని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. శుక్రవారం చంద్రుగొండ మండల పర్యటనలో ఎంపీడీవో కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అదేవిధంగా ఉపాధి హామీ కూలీలకు పారా గడ్డ పలుగు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బసవతారకం హాస్పిటల్ లో చికిత్స చేయించుకునే వారికి ఎల్ఓసి సుమారు 50 లక్షల వరకు ఇచ్చే అవకాశం ఉందని ఇది పేదలకు వరమని దీనిని ఉపయోగించుకోవాలని తెలియజేశారు. అనంతరం బెండలపాడులో 27 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తయిన లబ్ధిదారులకు దుస్తులు అందజేసి వారి నుంచి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

సమీపంలోని కనకగిరి గుట్టల సమీపంలో వేంచేసిన హస్తాల వీరన్న దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన అధికారులకు నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేకంగా అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు. జర్నలిస్టులకు బీమా చేయించే కార్యక్రమాన్ని త్వరలో చేపడుతానని తెలిపారు. జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించడానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమాలలో తహసీల్దార్ సంధ్యారాణి ఎంపీడీవో అశోక్ నాయకులు భోజ్య నాయక్, నల్లమోతు వెంకటరమణ, తుమ్మలపల్లి సురేష్, ఫజల్ భక్ష్, బొర్రా సురేష్, సారేపల్లి శేఖర్, కాశీ విశ్వనాథ్, గుగులోతు బాబు, గాది శివప్రసాద్,బోయిన భోగి కోటేశ్వరరావు, కేసరి కిరణ్ కుమార్ రెడ్డి, సయ్యద్ రసూల్,ఇంజం అప్పారావు, మల్లం కృష్ణయ్య, ఇమ్రాన్,సంక శంకర్, బుంగ శ్రీను, కడియాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఇంటిగ్రేటెడ్ గురుకుల స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాలలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మించి కార్పొరేట్ విద్యకు ధీటుగా గ్రామీణ ప్రాంతాలలో నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తోంది. అందులో భాగంగా దేవరకొండ నియోజకవర్గంలో నిర్మించదలిచిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, ఎమ్మెల్యే బాలు నాయక్ లతో కలిసి శుక్రవారం మండల పరిధిలోని కొల్ ముంతల్ పహాడ్ గ్రామ పరిధిలోని 202 సర్వే నెంబర్ లో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ రమణారెడ్డి, తహశీల్దార్ నరేందర్, ఎంఆర్ఐ శ్రీనివాస్, స్థానిక అధికారులు తదితరులు ఉన్నారు.

## పశువుల బాధ్యత యజమానులు తీసుకోవాలి

✧ జంతు హక్కుల పరిరక్షణ సంస్థ ప్రతినిధి

✧ ఈవో కు వినతిపత్రం అందజేత

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 12 (జనంసాక్షి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక లో పశువులను రోడ్ల పై వదలకుండా వాటి యజమానులు ఇంటి వద్దనే పరిరక్షించుకోవాలని, వాటి బాధ్యతను యజమానులే తీసుకోవాలని జాతీయ మానవ, జంతు హక్కుల పరిరక్షణ సంస్థ ప్రతినిధి టి. గోవింద రెడ్డి, హ్యూమన్ రైట్స్ ప్రతినిధి వి రామారావు లు అన్నారు. ఈ క్రమంలో పశువుల రక్షణ కు గోశాలకు కానీ, వేరే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సారపాక పంచాయితీ ఈవో కంది మహేష్ కు వినతిపత్రం అందజేశారు. సారపాక ప్రధాన కూడలి, ప్రధాన వీధులలో రోడ్లపై పశువులు పగలు, రాత్రి తేడా లేకుండా తిరగడం వలన వచ్చిపోయే వాహనాలు తగిలి పశువులు గాయాల పాలు అవ్వడం, మరణించడం తరచూ జరుగుతున్నాయని పేర్కొన్నారు. అంతేకాకుండా దుకాణాల ముందు ఆహార పదార్థాలు తిని ఫుడ్ పాయిజన్ కు గురి అవుతున్నాయని, అందువలన పశువుల యజమానులు వాటిని ఇంటి దగ్గరే ఉంచుకొని పరిరక్షించుకోవాలని, లేనియెడల పంచాయతీ వారు కలగజేసుకొని పశువులను గోశాలకు తరలించడం లేదా ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వాటిని తరలించాలని, అంతేకాకుండా యజమానుల మీద చర్యలు తీసుకుని గ్రామ ప్రజలకు, పశువులకు ఇబ్బంది లేకుండా చూడాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

# ప్రజల జీవన గతిని మార్చిన సాయుధ పోరాటం

○సామాజిక, రాజకీయ, ఆర్థిక స్థితిగతులలో మార్పు ○యం. వెంకటాయపాలెం సభలో బాగం

**ఖమ్మం రూరల్,సెప్టెంబర్ 12 (జనంసాక్షి):**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తెలంగాణ జీవన గతిని మార్చిందని సిపిఐ జాతీయ -సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. నిజాం రక్కసి పాలన అంతం కోసం జరిగిన పోరాటంలో నాలుగున్నర వేల మంది కమ్యూనిస్టులు తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం యం. వెంకటాయపాలెంలో సాయుధ పోరాట వార్షికోత్సవ సభ నిర్వహించారు. అమరవీరుల స్మారక స్తూపం వద్ద సిపిఐ పతాకాన్ని రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు మహ్మద్ మౌలానా ఆవిష్కరించారు. అమరులు గంగవరపు శ్రీనివాసరావు, గంగవరపు విజయ్కుమార్ విగ్రహాలకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్, అమరుల స్తూపం వద్ద సిపిఐ నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిద్దినేని కర్ణకుమార్ -అధ్యక్షతన జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ పల్లెల్లో ప్రజలు దుర్భరంగా జీవించే వారని జమీందార్లు, జాగీర్దార్ల పాలనలో ప్రజలను బానిసలుగా చూసేవారన్నారు. ప్రజల మాన, ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ ఉండేది కాదని హేమంతరావు తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ స్వతంత్ర రాజ్యాంగ ప్రకటించుకున్న తర్వాత రావి -నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దం మోహీనుద్దీన్ 1947 సెప్టెంబర్ 11న సాయుధ పోరాటానికి



పిలుపునిచ్చారని హేమంతరావు తెలిపారు. సాయుధ పోరాటంలో సామాన్యులు సాయుధులై పోరాడారన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం -జరిగిన ఈ పోరాటంలో తెలంగాణ ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు తెచ్చిందని హేమంతరావు తెలిపారు. అధికారంలో లేనప్పుడు తెలంగాణ విలీనాన్ని అధికారికంగా నిర్వహిస్తామంటూనే అధికారంలోకి రాగానే మరిచిపోయి మాట మారుస్తున్నారని తెలిపారు. నాటి సాయుధ పోరాట ఘట్టాలను నేటి తరానికి తెలియజేసేందుకు వారోత్సవాలను - నిర్వహిస్తున్నామన్నారు. ఈ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, మిడికంటి చిన వెంకటరెడ్డి, పుచ్చకాయల కమలాకర్, జిల్లా సమితి సభ్యులు యడ్లపల్లి శంకరయ్య, ఉన్నం రంగారావు, వెంపటి సురేందర్, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మండల సమితి సభ్యులులింగా వెంకటనారాయణ, పాసంగుల చంద్రావు, పగిళ్ల వీరభద్రం, బానోతు రామ్మూర్తి, బండి మాధవరావు, బత్తినేని సీతారాములు, మెట్ల -యాదయ్య, యన్నం భాస్కర్, రామ్మూర్తి, బండి ఉపేందర్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏచూరి ఆశయాలు సాధిస్తాం : సీపీఎం డివిజన్ కమిటీ సభ్యులు తన్నీరు క్రిష్ణార్జునరావు

**కల్లూరు సెప్టెంబర్ 12 (జనంసాక్షి)**



సీపీఎం పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి దివంగత నేత సీతారాం ఏచూరి ఆశయాలను సాధిస్తామని డివిజన్ కమిటీ సభ్యుడు తన్నీరు క్రిష్ణార్జునరావు అన్నారు.ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా కల్లూరు లోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తన్నీరు క్రిష్ణార్జనరావు మాట్లాడుతూ ప్రపంచంలో కమ్యూనిజం వేగంగా విస్తరిస్తుందని భవిష్యత్ మొత్తం మనదేనని పేర్కొన్నారు. దేశంలో విపరీతంగా పెరిగిపోతున్న కుల, మత రాజకీయాలపై పోరాడాల్సిన అవసరముందన్నారు. ఏచూరి ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. బీజేపీ దేశంలో ప్రజా సమస్యలు పక్కన పెట్టి మత రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడటమే ఏచూరి కి నిజమైన నివాళి అని అన్నారు.పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు గంపల శ్రీనివాసరావు,బీఆర్ యస్ నాయకులు కిరణ్ ,గొల్లమందల ఎమేలియా,పాటిబండ్ల కేజియా సంగెపు సీతమ్మ,చిలకమ్మ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరులకు జోహార్లు

**- బుర్రి శ్రీరాములు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి**

**మునగాల, సెప్టెంబర్ 12(జనంసాక్షి):**

భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల ఎట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలో సాగిందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. శుక్రవారం సిపిఎం పార్టీ నేలమరి గ్రామ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల ఎట్టి చాకలి విముక్తి కోసం తన జీవితాన్ని త్యాగం చేసి నిజాం పోలీస్ రజాకార్లు, నెహ్రు సైన్య%శీ% కాల్పులకు 1949 డిసెంబర్ 30న అమరుడైన కామ్రేడ్ యంగలి పాపయ్య స్తూపం వద్ద ఎర్రజెండాను ఎగరేస్తూ వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ, మునగాల పరగణ ప్రాంతంలో సాగిన తెలంగాణ సాయుధ పోరాటం చారిత్రాత్మకమైనది వారన్నారు. ఈ పోరాటం ఈ కరుడుగట్టిన భూస్వామ్య దోపిడీ దౌష్ట్యానికి నాటి హైదరాబాదు పాలకుడైన నిజాం రాజరిక పాలనకు మూడ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం సాగిందనీ, ఈ పోరాటంలో నాలుగువేల మంది కమ్యూనిస్టు వీరకిషోరాలు బలైయ్యారని, 3వేల గ్రామాలలో గ్రామ రాజ్యాలు నిర్మించారని, 10 లక్షల ఎకరాల భూమిని వ్యవసాయ కూలీలకు భూమిలేని, పేద రైతులకు పంచి పెట్టారని, ఈ పోరాట ఫలితంగా వెట్టిచాకిరి విధానం రద్దు అయిందని అన్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఈ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ ముస్లిం మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని, హిందూ ముస్లిం ప్రజల మధ్య చిచ్చు పెట్టి మత రాజకీయం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, ఈ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రామ్ చరణ్, మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు బి మంగమ్మ, సిపిఎం మండల కమిటీ సభ్యులు బి ఉపేందర్, ఎం గోపయ్య, పార్టీ గ్రామశాఖ కార్యదర్శి కె కోటయ్య, బి సుందరయ్య, బి రాములు, కె ఈదయ్య, రమణయ్య, వెంకటేశ్వర్లు, సికిందర్, షేక్ నబి, నాగమణి, రజిత, సత్యమని, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అవుట్సోర్సింగ్ వర్కర్ల నిరవధిక సమ్మె

**టేకులపల్లి, సెప్టెంబర్ 12( జనంసాక్షి):**




గిరిజన పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ వర్కర్ల సమస్యల పరిష్కారానికై నిరవధిక సమ్మె,స్థానిక పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులు తమ న్యాయమైన కోరికలు పరిష్కరించా లని కోరుతూ శుక్రవారం నుండి సమ్మెకు ఉపక్రమించారు. తమకు క్యాటరింగ్ జీవో 527 రద్దు చేయాలని, జీవో 60 ప్రకారం 15600 జీతం చెల్లించాలని, 10 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, గుర్తింపు కార్డులు, యూనిఫామ్ లు ఇవ్వాలని, పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా అమలు చేయాలని, డైలీ వేజ్ వర్కర్ల సమ్మెకు తాము సంఘీభావం తెలియజేస్తున్నామని వారి సమస్యను కూడా పరిష్కరించాలని కోరుతూ నిరవధిక సమ్మె కు ఉపక్రమించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి ఔట్సోర్సింగ్ కార్మికులు వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా నాయకులు ఈసం పద్మ, కుంజ జయ, ఈసం స్వరూప, అంజమ్మ, అనిత, విజయభారతి, సుబ్రహ్మణ్యం, తాటి భారతి, టి సుజాత, ఏ కిషన్,వి సుధా, ఈ విజయ, ఈ భద్రమ్మ, రామలక్ష్మీ, శైలజ, దీప తదితరులు పాల్గొన్నారు. వీరితోపాటు గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వేజ్ కాంటినెంట్ వర్కర్ల సమస్యలు పరిష్కారం కోసం నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న కార్మికులు గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని టైమ్ స్కేల్ అమలు చేయాలని అప్పటివరకు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని, మరణించిన వారి స్థానంలో కుటుంబ సభ్యులకు పని కల్పించా లని పూర్తికాలం పనిచేస్తున్న వారందరికీ పూర్తి వేతనాలు చెల్లించాలని తదితర డిమాండ్లతో టేకులపల్లి మండలంలోని కోయగూడెం, సంపత్ నగర్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న హాస్టల్ డైలీ వేజ్ వర్కర్లు నేటి నుండి నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ డిమాండ్లు పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మె మరింత ఉధృతం చేస్తామని కార్మికులు హెచ్చరించారు. ఈ కార్యక్రమాలలో హాస్టల్ డైలీ వేజ్ వర్కర్లు పాల్గొన్నారు. వీరి సమ్మెకు సీఐటీయూ పీ ఎం హెచ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నేతలు ఈసం పద్మ, కుంజ జయ సంఘీభావం తెలియజేస్తున్నామని తెలిపారు.

# సోషల్ మీడియా తప్పుడు వార్తలు నమ్మకండి

**అసత్య కథనాలు రాసిన వారిపై చట్టపరమైన చర్యలు**

**సాయిరాం హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ జంగాల సునీల్ కుమార్**




**ఖమ్మం, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** "ఠాగూర్ సీన్ రిపీట్ – మృతదేహానికి చికిత్స" అంటూ సోషల్ మీడియాలో వచ్చిన తప్పుడు వార్తలను నమ్మవద్దని, అటువంటి తప్పుడు వార్తలు రాసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఖమ్మంలోని సాయిరాం ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ జంగాల సునీల్ కుమార్ అన్నారు. ఐఎంఏ నాయకులతో కలిసి ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ జంగాల సునీల్ కుమార్ మాట్లాడుతూ... సాయిరాం హాస్పిటల్ పై కొందరు వ్యక్తులు సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను ప్రచురించి ప్రజల్లో అభద్రతాభావాన్ని కలిగించేవిధంగా చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని అన్నారు. 13 సంవత్సరాల బాలుడు కామెర్లు, తీవ్రమైన లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ నాటు వైద్యం తీసుకుంటూనే హైదరాబాద్ స్థాయిలో అనేక ఆసుపత్రులు చుట్టూ తిప్పారని, కొన్ని రోజులపాటు ఓ దేవాలయంలో ఉంచారని పేషంట్ కండిషన్ తీవ్రతరం కావడంతో తమ ఆసుపత్రికి తీసుకొచ్చారని తెలిపారు. ఆ సమయంలో ఐసీయూలో ఉన్న పేషెంట్ బ్రతికే ఉండి కాళ్లు చేతులు ఆడించటం పేషంటు బంధువులు చూశారని తెలిపారు. దానికి సంబంధించిన వీడియోలు కూడా బంధువులకు చూపించామని రోగి తీవ్రవిషమ పరిస్థితిలో ఉండడంతో మెరుగైన వైద్యం కోసం వేరే ఆసుపత్రికి తీసుకు వెళ్ళమని రిఫర్ చేశామని తెలిపారు. పేషెంట్ ను తీసుకు వెళుతున్న క్రమంలో మార్గమధ్యమంలో చనిపోయాడని తెలిపారు. తమ ఆసుపత్రి పై తప్పుడు ప్రచారం చేసేందుకు "ఠాగూర్ సినిమా రిపీట్ – మృతదేహానికి చికిత్స" అంటూ సోషల్ మీడియా గా అసత్య ప్రచారం చేశారని, తప్పుడు వార్తలు రాశారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు వార్తలు రాసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఐఎంఏ నాయకులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు, డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ లు మాట్లాడుతూ డాక్టర్లు తమ వృత్తి ధర్మంలో భాగంగా పేషంటును బతికించడానికి ప్రయత్నం చేస్తారే తప్ప ప్రాణాలు తీయడానికి కాదని అన్నారు. పేషంటు పరిస్థితి ఆందోళనకరంగా ఉందని బాధితులకు ముందే చెప్పడం జరిగిందని, జరిగిన పరిణామంపై డాక్టర్లను దోషులుగా చిత్రీకరించాలనుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా, వివరణ తీసుకోకుండా ఆసుపత్రులు, డాక్టర్లపై తప్పుడు వార్తలు రాసి బదనాం చేయాలనుకోవడం అవివేకం అని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, డాక్టర్ జంగాల స్వాతి, డాక్టర్ విజస్ వర్మ, డాక్టర్ సుజేంద్ర రెడ్డి, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ రవికుమార్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## టీ న్యూస్ ప్రతినిధిపై కేసును ఖండించిన వద్దిరాజు



**ఖమ్మం, సెప్టెంబర్, 12 (జనంసాక్షి) :** ఖమ్మం జిల్లా టీ న్యూస్ బ్యూరో రిపోర్టర్ సాంబశివరావు పై పోలీసులు అక్రమంగా కేసు నమోదు చేయడాన్ని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఖండించారు. జిల్లాలో యూరియా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే.. యూరియా అందించలేని సర్కారు రైతులు, రైతు సంఘాల నాయకులు, జర్నలిస్టులపై కేసులు నమోదు చేస్తూ నిర్బంధాలు ప్రయోగించడంపై ఆయన తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఇలా ప్రశ్నించే వారిని కేసులు నిర్బంధాల పేరుతో భయపెట్టాలనుకోవడం దుర్మార్గమని ఆయన పేర్కొన్నారు. సాంబశివరావు పై పెట్టిన కేసును తక్షణం ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# 17న ఖమ్మానికి సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబి

- 'తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల' ముగింపు సభకు హాజరు
- భక్తరామదాసు కళాక్షేత్రంలో సాయంత్రం 5 గంటలకు ఏర్పాటు
- చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ.. ముస్లిం హిందూ పోరాటంగా చిత్రీకరణ
- విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు




**ఖమ్మం (జనంసాక్షి) :** ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో 17వ తేదీన నిర్వహించే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సభకు సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ హాజరవుతున్నట్లు ఆ పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను బీజేపీ వక్రీకరిస్తోంద న్నారు. ముస్లిం– హిందూ పోరాటంగా చిత్రీకరిస్తోందని చెప్పారు. స్థానిక సుందరయ్య భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేశ్, వై.విక్రమ్‌తో కలిసి నున్నా మాట్లాడారు. ఈ సభకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బేబితో పాటు కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, ఇతర నాయకులు హాజరవు తారని తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాల్సిందిగా పిలుపుని చ్చారు. సభకు అన్ని గ్రామాల నుంచి పార్టీ కార్యకర్తలు, రెడ్‌షర్ట్ వాలంటీర్లు హాజరవుతారన్నారు. చిట్యాల ఐలమ్మ వర్ధంతి రోజున ప్రారంభమైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు నైజాం ప్రభుత్వం కూలిపోయి భారత దేశంలో విలీనమైన 17వ తేదీతో ముగుస్తాయన్నారు. ఆ రోజున నిర్వహించే ముగింపు సభకు ఎంఏ బేబీ హాజరవుతున్నట్లు తెలిపారు.

### సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగి సుమారు 77 సంవత్సరా లైందన్నారు. ఎప్పుడూ లేని విధంగా బీజేపీ దీనిపై సభలు నిర్వహిస్తుందని తెలిపారు. బీజేపీ ఈ పోరాట చరిత్రను వక్రీకరిస్తోందని, హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తూ 'రజాకర్ల ఫైల్స్' వంటి చిత్రాలను రూపొందించి తప్పుడు సంకేతాలు ఇస్తోందన్నారు. దీనిని సీపీఐ(ఎం), వామపక్షాలు ఖండిస్తున్నాయ న్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జమీందారి, జాగీర్దారి, దేశ్‌ముఖ్‌ల దుర్మార్గాలకు వ్యతిరేకంగా దున్నేవాడికే భూమి, వెట్టిచాకిరీ రద్దు చేయాలని, పన్నులు వేసి ప్రజలను పీడించే విధానం పోయి ప్రజాస్వామ్యం కావాలని కోరుతూ కమ్యూనిస్టుల నాయకత్వంలో 'ఆంధ్ర మహాసభ' ఆవిర్భవించి ందన్నారు. చాకలి ఐలమ్మ పోరాటం.. దొడ్డి కొమరయ్య అమరత్వం తర్వాత సాయుధ పోరాట రూపం తీసుకుందని, దీనికి పుచ్చలపల్లి సుందరయ్య నాయకత్వం వహించారని వివరించారు. తెలంగాణ ప్రాంతంలో రావి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ముగ్దుం మొహినొద్దీన్, భీమిరెడ్డి నర్సింహారెడ్డి, ఓంకార్, అరుట్ల కమలాదేవి, మల్లు స్వరాజ్యం, ఖమ్మం జిల్లాలో చిర్రావూరి లక్ష్మీనర్సయ్య, మంచికంటి రాంకిషన్ రావు, బోడేపూడి వెంకటేశ్వర రావు, వట్టికొండ నాగేశ్వరరావు అనేక మంది యోధులు ఈ పోరాటంలో పాల్గన్నారని తెలిపారు. ఫలితంగా పది లక్షల ఎకరాల భూములు పేదలకు పంచారని, నాలుగు వేల గ్రామాల్లో వెట్టిచాకిరీ రద్దయిందని తెలిపారు. జమీందారు, జాగీర్దార్లు, దేశ్‌ముఖ్‌లను తరిమి ప్రజాపాలన వచ్చిందన్నారు. ఈ పోరాట ఫలితంగానే భారతదేశంలో తెలంగాణ ప్రాంతం విలీనమైందని తెలిపారు. కొందరు దీనిని వక్రీకరించి పటేల్ సైన్యాలు రావటంతోనే నైజాం ప్రభువును లంగదీసుకున్నట్టుగా చిత్రీకరిస్తున్నారని తెలిపారు. దీనికి ఏడాదిముందు నెహ్రూ ప్రభుత్వం నిజాం ప్రభువుతో పరస్పర సహకార ఒప్పందం చేసుకుందన్నారు. ఇది జరిగిన ఆరునెలల తర్వాత కమ్యూనిస్టుల నాయకత్వంలో పోరాట ఫలితంగా నైజాం పాలన అంతిమ దశకు చేరుకుందన్నారు. ఈక్రమంలో 1948 సెప్టెంబర్ 13న పటేల్ సైన్యాలు వస్తే 17న నైజాం రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేసినట్లుగా ప్రకటన చేశారన్నారు. నైజాం ప్రభువును రాజప్రముఖ్ (గవర్నర్) గా ప్రకటించి, రజాకార్లు చేసిన అనేక అకృత్యాలపై ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ప్రజలు సాధించుకున్న పోరాటానికి చట్టబద్ధత కావాలని 1951 వరకు పోరాటం కొనసాగిందన్నారు. ఈ పోరాటంలో 4వేల మంది కమ్యూనిస్టులు, ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్నారు. 50వేల మంది ప్రజలు చిత్రహింసలకు గురయ్యారన్నారు. లక్షల మంది జైళ్ల పాలయ్యారని, అనేక హత్యలు, అత్యాచారాలు, సామూహిక హత్యాకాండలు జరిగాయని వివరించారు. ఈ పోరాటంలో ఏ ఒక్కచోట బీజేపీ ప్రమేయం లేదన్నారు.

### హిందూ ముస్లిం కాదు.. వర్గపోరాటం

ఫ్యూడలిజం, రాచరిక వ్యవస్థ, భూస్వామ్య దోపిడీపై తిరుగుబాటు చేసిన వర్గపోరాటం ఇదన్నారు. ఈ పోరాటంలో హిందువులే కాదు ముస్లింలు సైతం పాల్గన్నారని ముగ్దుంమొహినొద్దీన్, షోయబుల్లాఖాన్, బందగీ వంటి అనేక మంది ముస్లింలు ఈ పోరాటంలో అసువులు బాసారని తెలిపారు. అటువంటి చారిత్రక పోరాటానికి బీజేపీ మతం రంగు పులమడం అత్యంత దుర్మార్గమన్నారు. నిజాం పాలనలోనూ హిందూముస్లింలు కలిసిమెలిసి ఉన్నారని తెలిపారు. భారతదేశాన్ని లౌకికరాజ్యంగా ప్రకటించుకున్నామని, బీజేపీ చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టేందుకే ఈ సభ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దేశంలో భూసంస్కరణలు, కౌల్దారీ వంటి అనేక చట్టాలు వచ్చాయంటే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమే కారణమన్నారు. దీని ఫలితంగానే నెహ్రూ ప్రభుత్వం భూసంస్కరణలు అమలు చేసిందన్నారు. అంతటి మహత్తర పోరాటాన్ని బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు తమకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నాలు చేస్తుండటాన్ని ఖండించారు. 17న నిర్వహించే సభ ద్వారా ఈ విషయాలన్నింటినీ మరోసారి ప్రజల ముందుంచుతామని తెలిపారు.

# ఆటో డ్రైవర్ కుమారుడి అసమాన ప్రతిభ

## ❑ షేక్ జావీద్ కి ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్

వేములపల్లి సెప్టెంబర్ 12 (జనంసాక్షి): అసమాన ప్రతిభ కలిగిన ఆటో డ్రైవర్ కుమారుడు పట్టుదలతో చదివి ఉస్మానియా విశ్వవిద్యాలయం ఓరియెంటల్ తెలుగు విభాగం నుండి పీ హెచ్ డి పూర్తిచేసి డాక్టరేట్ పొంది ఔరాఅనినిరూపించాడు షేక్ జావీద్. నల్లగొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ షేక్ అబ్దుల్లా కుమారుడయిన షేక్ జావీద్ సాధ్యం కాదనుకున్నా అసాధారణ విజయాన్ని సుసాధ్యం చేసి చూపాడు. సాధారణ మధ్యతరగతి కుటుంబంలో పుట్టి పెరిగిన షేక్ జావీద్ కష్టాలనుఅధిగమించి విద్యపై అచంచల మైన పట్టుదలతో ముందుకుసాగి ఉస్మానియా విశ్వవిద్యాలయం ఓరియెంటల్ తెలుగు విభాగం లో పీహెచ్ డి పూర్తిచేసి డాక్టరేట్ పొందాడు.తెలుగు లో ముస్లింవాదసాహిత్యం-సామాజిక వాస్తవికత , అనే అంశంపై డా. కె. చంద్రశేఖరరావు పర్యవేక్షణ లో తన పరిశోధనను ప్రారంభించిన షేక్ జావీద్ సకాలంలో విజయవంతంగా పూర్తి చేశాడు.



సాధారణ మధ్యతరగతి కుటుంబంలో పుట్టి పెరిగి ఆటో డ్రైవర్ కుమారుడిగా జీవితాన్ని ప్రారంభించి ఉన్నత విద్యాశిఖరాన్ని అధిరోహించి ఔరా అని నిరూపించి నేటితరం యువతరానికి ఆదర్శంగా నిలిచాడు షేక్.జావీద్. ఉస్మానియావిశ్వవిద్యాలయంమంచి పీహెచ్ డి పూర్తిచేసి డాక్టరేట్ పొందిన షేక్ జావిద్ ను ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.కాశీం పాలమూరు విశ్వవిద్యాలయం ఆచార్యులు డా. చవ్వావెంకట్ రెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ , భారత రాష్ట్ర సమితి వేములపల్లి మండలఅధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి , వేములపల్లి గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్ , తదితరులు అభినందించారు. షేక్ జావీద్ సాధించిన ఈ విజయంతో వేములపల్లి లోని మిత్రులు శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేశారు.

### యూరియా అందించడంలో

# రాష్ట్ర ప్రభుత్వం విఫలం

## బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నిమ్మల నవీన్ రెడ్డి



మాడ్గులపల్లి, సెప్టెంబర్ 12 (జనంసాక్షి): రైతులకు అవసరమైన యూరియాను సకాలంలో అందించడంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దారుణంగా విఫలమైందని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నిమ్మల నవీన్ రెడ్డి విమర్శించారు.స్థానికంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాస లను తట్టుకొని రైతాంగం సాగు చేస్తున్న పంటలకు తక్షణావసరమైన యూరియా ను అందించలేక రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసిందని ఆరోపించారు. ప్రతిరోజూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ముందు రేయింబవళ్ళు నిద్రాహారాలు మానుకుని క్యూలు కట్టి మహిళా రైతులు సైతం పడుతున్న అవస్థలను చూస్తూ అమాత్యులు, అధికారులు స్పందించక నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం సిగ్గుచేటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగుకు అదను దాటుతున్నా రైతులకు యూరియాను అందజేయ లేక పోవడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ చేతగాని తనా నికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఇద్దరూ తరచూ తాము రైతు బిడ్డలమని రాగాలు తీస్తుంటారని, అందు కోసమైన తక్షణమే రైతాంగానికి అవసరమైన యూరియాని అందించడంపై దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు.

## మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడిన నాయకుడు సీతారాం ఏచూరి..



ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి): మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడిన మహానాయకుడు సీతారాం ఏచూరి అని సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు నండ్ర ప్రసాద్ అన్నారు.మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్లో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభను సీపీఎం ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసే నివాళులర్పించారు. అనంతరం సీపీఎం నాయకులు పొన్నెకంటి సంగయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ... సీతారాం జీవిత విశేషాలను కార్యకర్తలకు తెలిపారు.అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని క్లుప్తంగా వివరించారు.2024 పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఇండియా బ్లాక్ ఏర్పడటంలో సీతారాం చేసిన కృషిని ప్రత్యేకంగా కొనియాడారు.ఈ సభలో సీపీఎం నాయకులు తోట పెద్ద వెంకటరెడ్డి, వడ్లమూడి నాగేశ్వరరావు,నందిగామ కృష్ణ,పీ.మోహన్ రావు, ఏటుకూరి ప్రసాదరావు,దొడ్డ వెంకటప్పయ్య, దనియాకుల రామయ్య,పొన్నెకంటి అనిష్, గుంటి వెంకన్న, మామిండ్ల మధు, చెరుకూరి రామకృష్ణ,మోరబోయిన పుల్లయ్య,కోటి శ్రీనివాసరావు,యామిని ఉపేందర్,పల్లె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవె వద్ద సర్వీస్ రోడ్డు కోసం ధర్నా చేస్తున్న రైతులకు డాక్టర్ మట్టా దయానంద్ మద్దతు



పెనుబల్లి, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) : పెనుబల్లి మండలం కొత్త కారాయి గూడెం, పాత కారాయి గూడెం గ్రీన్ ఫీల్డ్ హైవే వద్ద రైతులకు సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం గ్రీన్ ఫీల్డ్ హైవే వద్ద ధర్నా చేస్తున్న రైతులకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మద్దతు ప్రకటించారు, ఈ సందర్భంగా దయానంద్ కు రైతులు వారి సమస్యలు వివరిస్తూ చిన్న బ్రిడ్జ్ లు కట్టటం వలన వ్యవసాయ పనులకు ట్రాక్టర్ లు, వరి కోత మిషన్ లు వెళ్ళటం కష్టంగా ఉందనిరైతు తెలియజేసారు,రైతులు సమస్యలు తెలుసుకున్న డాక్టర్ మట్టా దయానంద్ అందుబాటులో వున్న గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులు ఆర్ ఈ అమరేందర్, టి ఎల్ జేపీ తో రైతులు సమస్యలు గురించి మాట్లాడటం జరిగింది.. రోడ్డు కు ఇరువైపుల సర్వీస్ రోడ్డు కావాలి ని రైతులు తెలియజేయగా ఈ సమస్యను ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రితుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తెలియజేసి రైతుల కు న్యాయం జరిగే లా కృషి చేస్తాము అని దయానంద్ హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమం పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# యువత రాజకీయ చైతన్యం పొందాలి..



కోదాడ, సెప్టెంబర్ 12 (జనంసాక్షి): దేశ, రాష్ట్ర రాజకీయాలలో యువత పాల్గొంటేనే సమాజ నిర్మాణంలో మార్పుల సంభవిస్తాయని ఆ దిశగా యువత రాజకీయంగా చైతన్యవంతులు అవ్వాలని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో నిర్వహిస్తున్నట్లు ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు మోకాళ్ళ రమేష్, కోలా లక్ష్మీనారాయణ తెలిపారు. లాల్ బంగ్లాలో రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మోకాళ్ళ రమేష్, కోలా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో అత్యధికంగా ఉన్నటువంటి యువకులను పాలకవర్గాలు వారు అధికారంలోకి రావడం కోసం మాత్రమే వాడుకుంటున్నారు తప్ప రాజకీయంగా యువకులను చైతన్యవంతం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. యువకులు రాజకీయంగా, సామాజికంగా చైతన్యవంతులైనప్పుడు మాత్రమే సమాజంలో మార్పులు, అభివృద్ధి ముందుకు సాగుతుందని ఆ దిశగా యువకులు రాజకీయంగా చైతన్యవంతులు అవ్వాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కులం, మతం, హింస, అశాంతి లాంటి కుళ్ళిన సమాజంలో ప్రగతిశీల యువకులు అత్యంత చైతన్యంతో యువజన పోరాటాలు నిర్మించి నూతన సమాజ నిర్మాణంలో ముందు వరుసలో ఉండాలనేది ప్రగతిశీల యువజన సంఘం భావిస్తుందని ఆదిశగా ఈనెల 25, 26 న కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు ప్రగతిశీల భావాలు కలిగిన యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా యువకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య, ప్రధాన కార్యదర్శి ధరావత్ రవి, సహాయ కార్యదర్శి వీరబోయిన రమేష్, కోశాధికారి బండి రవి, నాయకులు సురేష్, మధు, మహేష్, రాములు, సైదులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి

మిర్యాలగూడ , సెప్టెంబర్ 12 ( జనంసాక్షి) లౌకిక విలువల కోసం సీతారాం ఏచూరి జీవితాంతం పోరాడారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషలిజం కోసం జరిగే పోరాటంలో లోక విలువలను కాపాడుకోవడం చాలా ముఖ్యమని నమ్మి జీవితాంతం కృషి చేసిన గొప్ప నాయకుడు సీతారాం ఏచూరి అన్నారు. ఆయన కృషిని కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుందని చెప్పారు. రాజకీయ రంగంలో ఆయన లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్యం లౌకికవాదం ఫెడరలిజం సామాజిక న్యాయం సమానత్వం కోసం ఎన్నో పోరాటాలు సాగించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు డా. మల్లు



గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, జిల్లా నాయకులు రవి నాయక్, వినోద్ నాయక్, చౌగాని సీతారాములు, పోలేబోయిన వరలక్ష్మి, అయూబ్, సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, తిరుపతి రామ్మూర్తి, లక్ష్మీనారాయణ, కె రమేష్ ఊర్మిళ, గోవర్ధన, పాపి రెడ్డి, అరుణ, పులమ్మ, రామచంద్ర, చౌగాని వెంకన్న, వాడపల్లి రమేష్, పిల్లుట్ల సైదులు, పాల్వాయి రాంరెడ్డి, కోటిరెడ్డి, మంద రాజు, కోడిరెక్క మల్లయ్య, వెంకట రమణ రెడ్డి, నాగేశ్వర రావు, మణెమ్మ, మాధవ రెడ్డి, దోరెపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ

**పంచాయతీ సెక్రటరీ డాకు నాయక్ ..**

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన పారిశుద్ధ్య పనులైన డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల పరిశుభ్రత, చెత్తాచెదారం, కంప చెట్లను తొలగించడం ప్రజలకు మెరుగైన సేవలు అందించాలానే ఉద్దేశంతో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని కొండమల్లేపల్లి గ్రామ పంచాయతీ సెక్రటరీ డాకు నాయక్ అన్నారు. పట్టణ కేంద్రంలో గత పది రోజుల క్రితం ఎమ్మెల్యే బాలు నాయక్ మార్నింగ్ వాక్ లో పట్టణం మొత్తం సందర్శిస్తూ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. పారిశుద్ధ్యం అనేది ప్రజా ఆరోగ్యం, ప్రజల జీవన ప్రమాణాలకు అవసరమని అందువల్ల దాని అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని పారిశుద్ధ్య పనులలో ఉన్న లోపాలను, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను క్షుణ్ణంగా పరిశీలించి పారిశుద్ధ్య పనులను వెంటనే సరిదిద్దాలని ఎమ్మెల్యే బాలు నాయక్ ఆదేశానుసారం శుక్రవారం పట్టణ కేంద్రంలోని మొదటి వార్డులో డ్రైనేజీలను శుభ్రపరచి, కంపచెట్లను తొలగించి రోడ్లను శుభ్రపరిచారు. అనంతరం పంచాయతీ సెక్రటరీ డాకు నాయక్ మాట్లాడుతూ ప్రజలందరూ తడి పొడి చెత్తను చెత్త బండ్లలోనే వేయాలన్నారు. మిషన్ భగీరథ నీళ్లను వృధా చేయకూడదన్నారు పట్టణంలోని అన్ని రకాల వ్యాపారస్తులు, గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ సూచనలు తప్పకుండ పాటించాలన్నారు.

గ్రామ ప్రజలు పారిశుద్ధ్యం స్వచ్ఛతకు సహకరించి ప్లాస్టిక్ వస్తువులు నిషేధించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, కార్మికులు తదితరులు ఉన్నారు.

# అంజయ్య మృతి పార్టీకి తీరని లోటు



**కనగల్లు, సెప్టెంబర్ 12 (జనంసాక్షి)** మండలంలోని పొనుగోడు గ్రామవాసి టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇటికాల అంజయ్య అకాల మరణం పార్టీకి తీరని లోటు అని మాజీ ఎంపీపీ కరీం పాషా అన్నారు. శుక్రవారం పొనుగోడు లో పొనుగోడులు అంజయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. అంజయ్య అందరితోటి కలుపుగోలుగా ఉంటూ అతని ఊహ తెలిసిన దగ్గర్నుంచి పార్టీ కోసం అహర్నశలు పనిచేసేవాడని గుర్తు చేశారు. అంజయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసనిచ్చారు. ఈ కార్యక్రమంలో కనగల్ పిఏసిఎస్ చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, బి. ఆర్. యస్. మండల పార్టీ అధ్యక్షులు ఆయత గో ని యాదయ్య గౌడ్, రేగట్టే మాజీ సర్పంచ్ కడారి కృష్ణయ్య, పొనుగోడు మాజీ సర్పంచ్ పులకరము క్షేత్రయ్య పార్టీ,సీనియర్ నాయకులు పుల్లకరం వెంకటేశం, జోగు దయాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు కట్ట ఉషయ్య, పులకరం మల్లయ్య, మల్లె పెల్లి నరసింహా, వనం శ్రవణ్, పులకరం కుమార్, కొండ మారయ్య, పులకరం రామకృష్ణ, తదితరులున్నారు.

**అంజయ్య కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు.**

. ఇటికాల అంజయ్య అకాల మరణం చెందిన విషయాన్ని తెలుసుకున్న వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆయన మృతదేహాన్ని సందర్శించి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ సర్పంచ్ మెరుగు శివయ్య, ఏ కాలం లక్ష్మయ్య, వనం దుర్గమ్మ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు డి శివకుమార్, బిజెపి సీనియర్ నాయకులు, పులకరం బిక్షం, బండమీది పిచ్చయ్య, జోగు నరసింహ, సురేందర్, ఎం సత్యనారాయణ, మల్లేష్, రవి, తదితరులున్నారు.

# గోవాలో నేనుసైతంఛాయాచిత్ర ఫౌండేషన్ ఇండియా వర్క్ షాప్

## బొంగరాల శ్రీనివాస్ ఛాయా చిత్రానికి ప్రథమ స్థానం

**మాడ్గులపల్లి, సెప్టెంబర్ 12 జనంసాక్షి):** నేను సైతం ఛాయాచిత్ర ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్,ఇండియా, గత మూడు రోజులపాటుగా గోవా లో నిర్వహించిన వర్క్ షాప్ లో వివిధ రాష్ట్రాలకు చెందిన ఛాయాచిత్రకారులతో పాటు నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామానికి చెందిన ప్రముఖ ఛాయా చిత్రకారుడు బొంగరాల.శ్రీనివాస్ పాల్గొన్నారు. మూడురోజుల పాటు వివిధభంగిమ లలో ఛాయా చిత్రకారులు తీసిన చిత్రాలలో బొంగరాల శ్రీనివాస్ తీసిన ఛాయాచిత్రం ప్రథమ స్థానం పొందడం జరిగింది. ఛాయాచిత్ర వర్క్ షాప్ లో ఉత్తమ ప్రతిభను కనబరిచి తనలో దాగి ఉన్న నైపుణ్యాన్ని చాటిన ఛాయాచిత్రకారుడు బొంగరాల శ్రీనివాస్ కు సంస్థ చైర్మన్ చారి,అధ్యాపకులు గొల్లపెల్లి సిద్దార్థ, చేతుల మీదగా మొదటి బహుమతి తో పాటు జ్ఞాపికను అందజేసి అభినందించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఛాయా చిత్రకారుడి గా జీవితాన్ని ప్రారంభించి వృత్తి పట్ల అంకితభావం, వినియోగదారుల పట్ల గౌరవంతో దినదినాభివృద్ధి చెందుతున్న శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ తనదైన శైలిలో అందమైన చాయచిత్రాలను తీస్తూ ఫోటోగ్రఫీ లో ముందడుగు వేస్తున్న




బొంగరాల శ్రీనివాస్ జీవితంలో మరెన్నో అవార్డులు పొంది ఉన్నతశిఖరాలనుఅధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ ఛాయా చిత్రకారులు కుర్మ గంగాధర్, యం వి రాధా కృష్ణమూర్తి,తోపాటుపలువురు ఛాయా చిత్రకారులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి వేడుకలు



**చింతలపాలెం(జనంసాక్షి)** సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సిపిఎం మాజీ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారని జిల్లా కార్యవర్గ సభ్యులు వట్టేపు సైదులు అన్నారు.ఈ సందర్భంగా ఆయన చిత్రప టానికి పూలమాలవేసి నివాళులర్పిం చారన్నారు.సీతారాం ఏచూరి ఆశయాలను ప్రతి ఒక్కరూ సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చింతలపాలెం సిపిఎం మండల కార్యదర్శి కందుల సుందర మౌలేశ్వర్ రెడ్డి,ఎస్ కె జానిమియా,ఎస్ కె మస్తాన్,వేముల భూలక్ష్మి,గుండు సైదులు, గోవింద రెడ్డి,భాస్కర్ రెడ్డి,తామసులు, మల్సూర్,రామకృష్ణ,బత్తుల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ, ఐకెపి సిబ్బందితో

# ఎంపీడీవో సమీక్షా సమావేశం



**రామన్నపేట, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** రామన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉపాధి హామీ పథకం సిబ్బందికి, ఐకేపీ సిబ్బందికి ఎంపీడీఓ రాములు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. మండలంలో మంజూరు ఐన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎవరికైనా ఇండ్లు నిర్మించుకొనుటకు ఆర్థిక ఇబ్బంది ఉంటే మహిళలకు ఐకేపీ ద్వారా ఆర్థిక సహాయం చేయాలని, ఇంకుడు గుంటలు ప్రతి ఇంటిలో నిర్మించుకునే విదంగా గ్రామాలలో అందరికి అవగాహన కల్పించాలని ఆదేశించారు. సమావేశంలో ఏపీవో వెంకన్న, ఏపీఎం జానీ, టెక్నికల్ అసిస్టెంట్స్, సీసీ లు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని సాధిద్దాం




మధిర, సెప్టెంబర్ 12 (జనం సాక్షి): మండల పరిధిలోని సిరిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు శుక్రవారం జరిగిన మాదకద్రవ్యాల నిరోధం పై కళాశాల ప్రిన్సిపల్ ఎస్ఎస్ఎన్ శాస్త్రి అధ్యక్షతన జరిగిన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా విచ్చేసిన మధిర సీఐ మధు మాట్లాడుతూ దేశ భవితకు పట్టు కొమ్మలు అయిన యువత సరైన మార్గంలో నడిస్తేనే దేశ భవిష్యత్తు ఉజ్వల గా ఉంటుందని దానికి యువత పూర్తిగా చదువులో నిమగ్నమై సమాజం పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు. ముఖ్యంగా సెల్ ఫోను లేకపోతే జీవితమే లేదు అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారని, చూడ కూడని న సైట్లు ఓపెన్ చేసి చూస్తే కూడా వెంటనే కేసు బుక్ అవుతుంది కాబట్టి జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. మాదకద్రవ్య వ్యాపారులు ముఖ్యంగా యువతను అందులోను మీ వయసు వారిని అంటే టెన్త్ నుండి ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు గంజాయి బ్రౌన్ షుగర్ వంటి వాటినిఏదో ఒక రూపంలో అలవాటు చేసి దానికి బానిసలుగా మార్చి వారి జీవితం దుర్భరం చేస్తున్నారని, అటువంటి వారి పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని ఒకవేళ తెలియక తీసుకున్నా కూడా దాని నుంచి వెంటనే బయటపడేలా టోల్ ఫ్రీ నెంబర్లకు కానీ తల్లిదండ్రులకు కానీ అధ్యాపకులు కానీ తెలియజేసి వారి సహాయం తీసుకోవాలని చెప్పారు. రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి మాట్లాడుతూ టీనేజీలో ఉన్న విద్యార్థులు హార్మోన్ల ప్రభావంతో ఆకర్షణకు లోనై ప్రేమ పేరుతో మోసపోయి ఇబ్బందులకు గురికావద్దని, 18 సంవత్సరాల యువతీ యువకులు ఇష్టపూర్వకంగా శారీరకంగా కలిసిన కూడా pocso కేసు బుక్ అవుతుందని , తల్లిదండ్రులు సమాజంలో ఎన్నో అవమానాలకు గురి అవుతారు ముందే ఇటువంటి వాటి పట్ల సరైన జాగ్రత్తలు తీసుకొని జాగ్రత్తగా ఉండాలని , ఆడపిల్లలు కూడా ఏ సమస్యలైనా కూడా ధైర్యంగా ఎదుర్కోవాలని ధైర్యం చెప్పారు. మనం చదువుకునే విద్యాసంస్థలు గుడి లాగే పవిత్రమైనవి కాబట్టి వాటిలో అసాంఘిక శక్తులు ప్రవేశించినట్లయితే వారి సమాచారం పోలీసులకు తెలియ జేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమం లో హై స్కూల్ ప్రధానో పాధ్యాయులు మురళి , స్టూడెంట్ కౌన్సిల్ టీచర్ విజయలక్ష్మి , ఎన్ఎస్ఎస్పిఓ శ్రీ నరసింహ రావు , సీనియర్ అధ్యాపకులు పద్మలత కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అడ్రస్ లేని రామకృష్ణపురం ఆర్ఓబీ నిర్మాణం

## నిత్యం సమస్యగా మారిన వైనం

చింతకాని , సెప్టెంబర్ 12 (జనంసాక్షి) చింతకాని మండల పరిధిలోని రామకృష్ణపురం ప్రాంతంలోని రైల్వే గేట్ సమస్య సుదీర్ఘకాలంగా కొనసాగుతూ, స్థానిక ప్రజలు, విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. రైళ్ల రాకపోకల సమయంలో గేట్ మూసివేయడం వలన రోజూ గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోవడం, ప్రజల రోజువారీ జీవితాన్ని గందరగోళానికి గురిచేస్తోంది. ఈ గేట్ మూసివేత కారణంగా ముఖ్యంగా విద్యార్థులు పాఠశాలలకు సమయానికి చేరుకోలేకపోతున్నారు. అలాగే ఉద్యోగులు, వ్యాపారులు తమ గమ్యస్థానాలకు ఆలస్యంగా చేరుకుంటున్నారు. పక్కదారి లేకపోవడంతో, కొందరు రైలు కింద నుంచి దూరేందుకు ప్రయత్నిస్తూ ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఇటీవల కాలంలో ఇలాంటి ఘట్టాన్ని చూపిస్తూ ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. విద్యార్థులు ఒక ఆగి ఉన్న రైలు కింద నుండి దూరుతూ కనిపించిన ఈ దృశ్యం ప్రజల మనసును కలిచివేసింది. అయినప్పటికీ అధికార యంత్రాంగం స్పందించకపోవడం గమనార్హం. ఈ సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉంది అని కోరుతూ, స్థానికులు ఇటీవల డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. ఇలాంటి పరిస్థితుల్లో రామకృష్ణపురం ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, రైల్వే శాఖ వెంటనే స్పందించి ఈ ప్రాంతంలో ఆర్ ఓ బి (రైల్వే ఓవర్ బ్రిడ్జ్) నిర్మాణం తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నారు.






# పోలే ముత్యాలు మృతి బాధాకరం

## బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

పి.ఏ.పల్లి,సెప్టెంబర్ 12 (జనంసాక్షి) గుడిపల్లి మండలం కోదండపురం గ్రామానికి చెందిన పోలే ముత్యాలు మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం కోదండపురం గ్రామంలో ఇటీవల మరణించిన ముత్యాలు చిత్ర పటానికి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్యాలు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ముత్యాలు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఆయన వెంట బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎల్గూరి వల్లపు రెడ్డి, మునగాల అంజిరెడ్డి, ముత్యపు రావు,బొడ్డుపల్లి మహేందర్, గోలి గిరి,ఎర్ర యాదగిరి,సైదులు, రవి, వెంకటయ్య, పలువురు బిఆర్ఎస్ నాయకులు,తదితరులు ఉన్నారు.

## నేడు బత్తులపల్లి సబ్ స్టేషన్ పరిధిలో పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత



కల్లూరు సెప్టెంబర్ 12 (జనంసాక్షి) కల్లూరు మండల పరిధిలోని బత్తులపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ నందు మరమ్మత్తుల దృష్ట్యా పలు గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కల్లూరు విద్యుత్ శాఖ అధికారి పి వెంకటే శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బత్తులపల్లి విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని లక్ష్మీపురం, కొత్త బోడిమల్లె, కప్పలబందం, బత్తులపల్లి,ఎర్ర బంజర్ రామకృష్ణాపురం, కొత్తనారాయణపురం ,కొర్లగూడెం తదితర గ్రామాలకు ఉదయం 10 గంటల నుంచి 11:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేయబడుతుందన్నారు. ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.



# లక్ష్మణ్ రావు మృతి పార్టీకి తీరని లోటు

## లక్ష్మణ్ రావు దంపతుల విగ్రహాలను ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

పి.ఏ.పల్లి,సెప్టెంబర్ 12 (జనంసాక్షి) గుడిపల్లి మండలం రోల్లకల్ గ్రామానికి చెందిన వీరనేని లక్ష్మణ్ రావు దంపతుల విగ్రహాలను బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మణ్ రావు మృతి పార్టీకి తీరని లోటు అని ఆయన అన్నారు. లక్ష్మణ్ రావు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది అని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ నేతలు,కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మఅమ్మవారి హుండీ ఆదాయాన్ని లెక్కించిన అధికారులు



కనగల్లు, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) మండలంలోని ధర్వేశిపురం (పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి హుండీ ఆదాయాన్ని శుక్రవారం ఆలయ ప్రాకార మండపంలో అధికారులు లెక్కించారు 61రోజులకు10 లక్షల, 62 వేల 964 రూపాయల హుండీ ఆదాయం ఆలయానికి భక్తుల నుంచి వచ్చినట్లు ఆలయ చైర్మన్ చీదేటి వెంకట్ రెడ్డి, కార్యనిర్వహణ అధికారి అంబటి నాగిరెడ్డి, ఇన్స్పెక్టర్ సుమతి, ఆలయ ధర్మకర్తలు చెనగోని నగేష్ గౌడ్, వెంకన్న, బాబు, ప్రభాకర్ దుర్గమ్మ, రాజు, నరేష్ఆలయ సిబ్బంది జె చంద్రయ్య గౌడ్, నాగేశ్వరరావు, కే ఉపేందర్ రెడ్డి, రాజయ్య, ఆంజనేయులు, శ్రీకర్, రాజుఅర్చకులు దామోదర్ రావు, ఉమామహేశ్వరరావు, ఫణి కుమార్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో మహానేత సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి



కామేపల్లి,సెప్టెంబర్ 12 (జనంసాక్షి): కామేపల్లి మండల కేంద్రమైన సిపిఎం పార్టీ కార్యాలయంలో మహానేత గొప్ప వ్యక్తి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కార్యవర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ సీతారా%శీ% ఏచూరి భారతదేశంలో అందరికీ ఆదర్శప్రాయుడిగా నిల్చారని మధ్యకాలంలో ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజాతంత్ర వాదులను ఒక తాటి పైకి వేదికగా తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కిందని దేశంలో చరిత్రలో నిలుపుకున్నారని ఎక్కడ అన్యాయాలు అక్రమాలు జరిగితే అక్కడ నేనున్నానని అరికట్టాలిసిన బాధ్యత తను తీసుకున అంశాలను సాగాలని చెప్పే మార్గంలో ప్రశ్నించేవాడని దీటుగా ఆయన మాటలు వింటుంటే అంటే అందరూ ఒక్కటే ఉండాలి. అని అందరిని ఇండియా కూటమి చేసి అందరిని అర్థం చేసుకున్న నాయకుడు సీతారా ఏచూరి అని వారు పేర్కొన్నారు ఆ నాయకుడు మరణం దేశానికే తీవ్ర నష్టం కలిగిందని వారు చేసిన సేవలను ఏ కార్యకర్త మర్చిపోవద్దని వారి అడుగుజాడల్లో నడిచేందుకు వారి ఆశయాలని నిలబెట్టాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గికృష్ణ బాదావత్ శ్రీను వింజం నాగభూషణం రాయల సత్యనారాయణ శీను రామకృష్ణ ఆమంచి అంజయ్య. కార్యకర్తలు అభిమానులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ ప్రైమరీ స్కూల్ ను అంగన్వాడీ కేంద్రంలకు అప్పగించాలి

## సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు

భువనగిరి, సెప్టెంబర్ 12,(జనం సాక్షి)
రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఫ్రీ ప్రైమరీ శ్రీవిద్య స్కూళ్లను అంగన్వాడి కేంద్రాలకు అప్పగించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. ఈ రోజున సిఐటియు ఆధ్వర్యంలో శ్రీ ప్రైమరీ శ్రీవిద్య స్కూళ్లను అంగన్వాడి కేంద్రాలకు అప్పగించాలని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా జరగబోయే ఆందోళన భాగంగా జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారికి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా ఉన్నదని గత టీఆర్ఎస్ ప్రభుత్వం సమస్యల పరిష్కారం కోసం సమ్మెలు ఆందోళనలు చేస్తున్న సందర్భంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలు సమ్మె శిబిరాల వద్దకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంగన్వాడి టీచర్లకు ఆయాలకు కు వేతనాలు పెంచుతామని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని అంగన్వాడీల





సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి సంవత్సరం పూర్తవుతున్న ఏ ఒక్క సమస్య కూడా పరిష్కారం చేయలేదని అంగన్వాడీ టీచర్లు ఆయాలు రిటైర్మెంట్ అయి సంవత్సరం కావస్తున్న రిటైర్మెంట్ బెనిఫిట్స్ డబ్బులు చెల్లించడం లేదని అనేక సెంటర్లకు టీచర్లు ఆయాలు లేక ఇబ్బందులు జరుగుతున్నాయని ఖాళీ పోస్టులు భర్తీ చేయడం లేదని నూతన విద్యా విధానం పేరుతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన దానిలో భాగంగా రాష్ట్రంలో ఫ్రీ ప్రైమరీ శ్రీవిద్య అనే పేరుతో స్కూల్లోని సెంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సెంటర్లను అంగన్వాడి కేంద్రాలకే అప్పగించాలని గ్రామాలలో పట్టణాలలో పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి నేర్పించడంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు ప్రధానమైన పాత్ర ఉన్నదని ప్రైవేటు స్కూలు పెరగడంతో ఇప్పటికే అంగన్వాడి స్కూల్ లలో పిల్లలు రాక ఇబ్బందులు జరుగుతున్నాయని టీ ప్రైమరీ శ్రీవిద్య సెంటర్లు తీసుకురావడం వల్ల ఇంకా అంగన్వాడి సెంటర్లకు పిల్లలు ఎక్కడ ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ను రద్దు చేయాలని 5 జి సిమ్ సౌకర్యం గల మొబైల్ ఫోన్లు ఇవ్వాలని చట్టపరమైన సౌకర్యాలు కల్పించాలని పెరుగుతున్న ధరలకు అనుకూలంగా వేతనాలు పెంచాలని అధికారుల వేధింపులు ఆపాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి హెల్పర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిల్వేరు రామకుమారి పాల్గొన్నారు.



# ఎర్ర జెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ సీతారాం ఏచూరి

**వైస్ ఎంపీపీ ఐద్వా జిల్లా సహాయకార్యదర్శి**
**పాదూరు గోవర్ధన- శశిధర్ రెడ్డి**

**వేములపల్లి సెప్టెంబర్ 12 (జనంసాక్షి)**
కులమత తారతమ్యం లేని భారతదేశంలో మనుషులంతా ఒక్కటే అనే నినాదంతో కమ్యూనిస్టు పార్టీ ని బలోపేతం చేసి ఎనలేని సేవలందించిన మహోన్నత వ్యక్తి,మార్బిస్టు మేధావి, పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు సిపిఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి అని వేములపల్లి తాజా మాజీ వైస్ ఎంపీపీ, ఐద్వా జిల్లా సహాయకార్యదర్శి పాదూరు గోవర్ధన– శశిధర్ రెడ్డి అన్నారు. కమ్యూనిస్టు పార్టీకి ఎనలేని సేవలందించిన కామ్రేడ్ కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎర్రజెండా ముద్దుబిడ్డ మహా జ్ఞాని భారత దేశవ్యాప్తంగా ప్రజలంతా ఒకే రకమైన న్యాయం జరగాలని అందరూ సమానంగా ఉండాలని కోరుకున్న వ్యక్తి ఏచూరీ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వడ్డగాని సైదులు, అనిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పుట్ట రేణయ్య ,మాధవి నాగమణి వెంకటేశ్వర్లు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చి రైతులకు న్యాయం చేయాలి

మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొని భూ నిర్వాసితుల ధర్నాకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, నిర్వాసితులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాల నుండి భూములనే నమ్ముకుని వ్యవసాయం చేస్తున్న రైతులకు త్రిబుల్ ఆర్ వల్ల పూర్తిగా నష్టం జరుగుతుందని అన్నారు. రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని, రైతులకు అన్యాయం జరగకుండా భూమికి బదులు భూమి ఇవ్వాలని, లేదా ఆ భూమికి మార్కెట్ ధర చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక బడా దివిస్ పరిశ్రమ వల్ల

అలైన్మెంట్ ను మార్చి రైతుల పొట్ట కొట్టడం సబబు కాదని అన్నారు. ప్రభుత్వం భూములు కోల్పోతున్న రైతులకు ఎంత ఇచ్చిన అది తక్కువనే అవుతుందని, వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. త్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న రైతులకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. వారికి న్యాయం జరిగేంత వరకు వారితో పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. త్రిబుల్ ఆర్ లో భాగంగా దక్షిణ బాగానా అలైన్మెంట్ మార్చి, ఉత్తరభాగాన అలైన్మెంట్ మార్చకపోవడంలో ఆంతర్యం ఏముందని ప్రశ్నించారు. దివీస్ పరిశ్రమ యాజమాన్యంతో ఒప్పందం కుదుర్చుకొని రైతులను రోడ్డు మీదకు లాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలలో త్రిబుల్ ఆర్ బాధితులకు హామీ ఇచ్చిన మునుగోడు శాసనసభ్యులు, నల్లగొండ జిల్లా మంత్రికి ఇచ్చిన హామీని తుంగలో తొక్కారని ఎద్దేవ చేశారు. మునుగోడు శాసనసభ్యుడికి రైతుల గోస కన్న అతని మంత్రి పదవి మీదనే ద్యాస ఉందని అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే పగలు ప్రభుత్వాన్ని తిడుతుండు. రాత్రి మంత్రి పదవి కోసం ముఖ్యమంత్రి కాళ్లు పట్టుకుంటున్నారని, రైతులకు ఇచ్చిన మాట కోసం ముఖ్యమంత్రి కాళ్లు మాత్రం పట్టుకోవడం లేదని విమర్శించారు. రైతులను మోసం చేస్తే ఎవరికైనా పుట్టగతులు ఉండయని పేర్కొన్నారు. భీఆర్ఎస్ పార్టీ రైతులకు అండగా ఉంటుందని, త్రిబుల్ ఆర్ భూనిర్వాసితులకు న్యాయం జరిగేంత వరకు వారికి అండగా ఉంటానని, అలైన్మెంట్ మార్చే అంతవరకు వారితో పాటు పోరాటంలో పాల్గొంటానని తెలిపారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ..



పెద్దల భూములను కాపాడడం కోసం చిన్న, సన్న కారు రైతులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తున్నదని పేర్కొన్నారు. ఉత్తర, దక్షిణ భాగాలకు ఒకటే అలైన్మెంట్ ఉండాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. భూ సేకరణ రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోనే ఉందని,నిజంగా రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే, అలైన్మెంట్ మార్చి రైతులకు సరైన మార్కెట్ ధర ఇపిస్తే కాంగ్రెస్ నాయకులకు తానే పాలాభిషేకం చేస్తానని అన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం త్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమి, లేదా భూమికి సరైన ధర చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగేంతవరకు బిజెపి రాష్ట్ర నాయకత్వం రైతులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే పళ్ళ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ఓ ఆర్ ఆర్ కి సంబంధించి భూమిని ఎలా తీసుకున్నారో, త్రిబుల్ ఆర్ లో కూడా రైతులకు పూర్తిగా న్యాయం చేసి వారి వద్ద నుండి భూములను తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూ నిర్వాసితులకు భూమికి బదులు భూమిని ప్లాట్లకు బదులు ప్లాట్లు లేదా ప్రస్తుత మార్కెట్ ధర ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఆర్డిఓ శేఖర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఆర్డిఓ కార్యాలయం నుండి పెద్ద ఎత్తున జాతీయ రహదారిపై ర్యాలీగా వెళ్లి రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. రోడ్డుపై కాస్త ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు నిర్వాసితులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ ధర్నా కార్యక్రమంలో చౌటుప్పల్ మాజీ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, బిజెపి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కైరం కొండ అశోక్, గిర్కాటి నిరంజన్ గౌడ్, రాష్ట్ర రైతు సంఘం నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, మాజీ చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, అధిక సంఖ్యలో త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు పాల్గొన్నారు.





## సకాలంలో యూరియా దొరకక

# రోడ్డెక్కిన రైతులు

మాట్లాడి అందుబాటులో ఉన్న 440 యూరియా బస్తాలను అందజేస్తామని, మరి కాసేపట్లో మరో 250 బస్తాల యూరియా వస్తుందని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. అనంతరం ఎస్సై పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది శాంతియుత వాతావరణం లో రైతులకు యూరియా అందించారు. ఈ కార్యక్రమంలో పెన్ పహాడ్, చీదెళ్ల, పొట్లపహాడ్ తదితర గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్ గా బాధ్యతల స్వీకరణ

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**జిల్లా అదనపు కలెక్టర్ గా నియమితులైన కొలనుపాక సీతారామారావు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అంతకుముందు జిల్లా అదనపు కలెక్టర్ గా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. నల్గొండ జిల్లా స్పెషల్ కలెక్టర్ ఐ అండ్ క్యాడ్ గా విధులు నిర్వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు జిల్లా అదనపు కలెక్టర్ గా బదిలీపై వచ్చారు.



# ఐటిడిఏ ముట్టడి

**సిపిఐ కార్యవర్గ సభ్యులు ముద్దా వెంకటేశ్వరరావు (లడ్డు) ఆధ్వర్యంలో..**




**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 12 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూ డెం జిల్లా :- సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ముద్దా వెంకటేశ్వరరావు (లడ్డు) ఆధ్వర్యంలో గిరిజనుల హక్కులకై శుక్రవారం గిరిజనులు బూర్గంపహాడ్ మండలం సారపాక సిపిఐ కార్యాలయం నుండి భద్రాచలం ఐటిడిఏ కార్యాలయం వరకు పాదయాత్రగా చేరుకొని ఐటీడీఏ కార్యాలయాన్ని ముట్టడించారు. సారపాక సిపిఐ కార్యాలయం నుండి పాదయాత్రగా గిరిజన హక్కుల కొరకు, గిరిజనులకు కల్పించవలసిన మౌలిక సదుపాయాల కొరకు ఐటీడీఏ కార్యాలయాన్ని ముట్టడి చేసేటందుకు గిరిజనులతో సుమారు 6 కిలోమీటర్ల వరకు నిరసన ర్యాలీగా వెళ్ళారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ భాష మాట్లాడుతూ గిరిజన రైతుల పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల దాడులు దౌర్జన్యాలు వెంటనే ఆపాలన్నారు. సాగులో ఉన్న ప్రతి ఎకరానికి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే 30 సంవత్సరాల క్రితం నుండి వలస వచ్చి నివాసముంటున్న ఆదివాసీలకు ఆదాయ, కుల ధ్రువపత్రాలు ఇవ్వకపోవడం వల్ల వారి పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి మారుతుందని, వెంటనే వాళ్లకు కుల ఆదాయ ధ్రువపత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ చాలా ఆదివాసి గ్రామాలు రహదారులు లేక, కరెంటు సౌకర్యం లేక, కనీసం తాగడానికి నీరు దొరకపోవడం చాలా దౌర్భాగ్యం అని అన్నారు. కావున ఆదివాసి గిరిజన గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ముఖ్యమైన డిమాండ్లు తో ఐటీడీఏ వారికి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరు వెంకటేశ్వర్లు, రావులపల్లి రవి, పినపాక నియోజకవర్గం కార్యదర్శి పుల్లారెడ్డి, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి, కార్యవర్గ సభ్యులు పూర్ణ, జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు, అలవల సీతారామిరెడ్డి, జంగం మోహన్ రావు, సాధన పల్లి సతీష్, స్థానిక మండల కార్యదర్శి సబ్బా నాగేశ్వరరావు, మండల సహాయ కార్యదర్శులు పాండవుల బిక్షం, బాలకృష్ణ, సుబ్బారెడ్డి, ఎండి సాజిద్, ఎస్ పుల్లయ్య, శంకర్ రెడ్డి, బర్ల వెంకటేశ్వర్లు, దాసు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఇఫ్కో యూరియా వాడితే 20 లక్షలు ఇన్సూరెన్స్

**టేకులపల్లి, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** ఇఫ్కో యూరియాను రైతులు నాలుగు బాటిల్లు కొనుగోలు చేసి బిల్లులను భద్రపరచుకొని పంటలపై పిచికారి చేసుకున్నట్లయితే కొనుగోలు చేసిన రైతు ఏదైనా ప్రమాదవు శాత్తు మరణిస్తే 20 లక్షల ఇన్సూరెన్స్ పొందవచ్చునని జిల్లా వ్యవసాయ అధికారి వేల్పుల బాబురావు తెలిపారు. శుక్రవారం టేకులపల్లి గ్రామంలోని మామిడిపల్లి శ్రీను అనే రైతు ప్రత్తి చేనులో డ్రోన్ ద్వారా నానో యూరియా, నానో డి ఏ పి పిచికారి చేసి,రైతులకు డెమోను ప్రదర్శించారు. నానో యూరియాను పిచికారి చేయడం వలన భూమి వాయు కాలుష్యం తగ్గించడం ఉంటుందని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ వేల్పుల బాబురావు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ బి. సరిత, ఏవో అన్నపూర్ణ, ఏఈవో లు శ్రావణి, విశాల, రైతులు పాల్గొన్నారు.



నరేంద్ర మోడీ గారి జన్మదినం సందర్భంగా దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా పక్షం పట్టణ కార్యశాల నిర్వహించిన కన్వీనర్ కొల్లోజు శ్రవణ్ కుమార్

**భువనగిరి, సెప్టెంబర్12(జనంసాక్షి)** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతిఅక్టోబర్ 2 వ తారీకు వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "సేవాపక్షం" కార్యక్రమంలో భాగంగా నేడు భువనగిరి పట్టణ సేవ పక్షం కన్వీనర్ కొల్లోజు శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో కార్యాలయంలో పట్టణ కార్యశాల నిర్వహించడం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సేవాపక్షం కో కన్వీనర్ మాధురి చంద్ర గారు మాట్లాడుతు ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ స్వచ్ఛ భారత్, రక్తదాన శిబిరం, పేదలకు, వికలాంగులకు సహకరించడం వంటి తదితర సేవా కార్యక్రమాలు చేపట్టి "సేవాపక్షం" విజయవంతం చేసేందుకు చేపట్టవలసిన కార్యాచరణను గురించి సమావేశంలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో సేవా పక్ష కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవా పక్షం కో కన్వీనర్ లు ఇండ్ల సత్యవతి కొలిచెలిమ మల్లికార్జున్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్ మరియు సీనియర్ నాయకులు పాదరాజు ఉమా శంకర్రావు, మంగు నర్సింహ్మా రావు, ఉడుత భాస్కర్, కానుకుంట్ల రమేష్ ,,కట్టమోజు ఉషా కిరణ్, తెల్సూరి శివ లింగం, తాడూరి రాజ్ కుమార్, రావుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




# ఏజెన్సీ గ్రామాల ప్రజలకు చేరువైన వైద్య సేవలు

**హాజరైన ఐ టి డి ఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్,డి ఎం హెచ్ ఓ సైదులు**



**ఆళ్లపల్లి మండలం సెప్టెంబర్ 12:( జనం సాక్షి)** మండల కేంద్రంలోని రైతు వేదికలో ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ రాహుల్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు.ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ సైదులు,ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్ మాట్లాడుతూ మండలంలో డాక్టర్ సంఘమిత్ర, డాక్టర్ రేవంత్ సమన్వయంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి మండల ప్రజలు అధిక సంఖ్యలో హాజరైన వారి యొక్క ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చూపిందని ఇలాంటి వైద్య శిబిరాల ద్వారా ఏజెన్సీ గ్రామంలో ఉన్న ప్రజలకి ఎంతో దోహదపడతాయని తెలిపారు ఈ కార్యక్రమానికి చాలామంది డాక్టర్స్ వచ్చి వారి యొక్క సేవలు ప్రజలకు వినియోగించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు రోగులకు చాతి ఎక్స్రేలు నేత్ర పరీక్షలు ఉచిత వైద్య పరీక్షలు ఔషధాలు మరియు ఆరోగ్య అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి ప్రాథమిక వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సాదాబైనామా క్రమబద్ధికరణ చేసి రైతుల పట్ల చిత్తశుద్ధి నిరూపించుకున్న రేవంత్ రెడ్డి సర్కార్



**హాలియా, సెప్టెంబర్ 12 జనంసాక్షి:** రైతంటే శ్రమ, రైతంటే శ్రామిక శక్తి, రైతంటే కష్టాలకి వెనుదిరగని ధైర్యం, రైతంటే ప్రపంచానికి అన్నం పెట్టె అన్నదాత అలాంటి రైతన్నకి ప్రభుత్వాలు ఎంత చేసిన ఏమి చేసిన తక్కువే అని.. సాదాబైనామాకు క్రమబద్ధికరణ చేసి రైతులపట్ల రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ కొనియాడారు. గత ప్రభుత్వం సాదాబైనామా క్రమ బద్దికరణ తీసుకోచ్చిన ఆర్ వో ఆర్ చట్టం -2020 చిత్తశుద్ధి లోపించి న్యాయపరమైన వివాదాలతో మధ్యలోనే అటకెక్కిందిని ఇటీవల సాదా బైనామా క్రమబద్దికరణకై తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని గుర్తు చేశారు.గత ప్రభుత్వం సాదాబైనామా క్రమ బద్దికరణకి తీసుకోచ్చిన ఆర్ వో ఆర్ చట్టం -2020 చిత్తశుద్ధి లోపించి న్యాయపరమైన వివాదాలతో మధ్యలోనే నిలిచిపోయింది అని గుర్తు చేశారు.

ఈ సాదా బైనామా క్రమబద్దికరణ కార్యక్రమం ద్వారా రాష్ట్రం లోని దాదాపు 9 లక్షల 80 వేల మంది చిన్న.. సన్నకారు రైతులకి లబ్ది చేకూర్చుతుంది అని సంతోషం వ్యక్తం చేశారు. ఇంతటి బృహతకర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి కొన్ని లక్షల మంది కళ్ళల్లో ఆనందానికి కారణమైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చిన్న సన్నకారు రైతుల తరుపున ధన్యవాదములు తెలియజేశారు.

## యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలం!



**కోదాడ, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర కార్యదర్శి కనగాల నారాయణ ప్రభుత్వాన్ని విమర్శించారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయం ముందు కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెల్లుపోలు చిట్టిబాబు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి అగమ్యా గోచరంగా మారిందని సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిజెపి పార్టీ పక్షాన రైతులతో కలిసి ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. ఈ ధర్నాలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెల్లుపోలు చిట్టిబాబు, రామారావు, రాధాకృష్ణ, సత్యనారాయణ, నాగేంద్ర చారి, వరప్రసాద్, లక్ష్మయ్య, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ సైన్స్ సెమినార్ లో సత్తా చాటిన క్రిష్ణవేణి విద్యార్థి

## జిల్లా స్థాయి ప్రథమ బహుమతి అందుకున్న రిమ్ షా సదాఫ్ : రాష్ట్ర స్థాయికి ఎంపిక

**రామన్నపేట, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన నేషనల్ సైన్స్ సెమినార్ లో మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి రిమ్ షా సదాఫ్ జిల్లా స్థాయి ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి కి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి తెలిపారు. జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ సైన్స్ సెమినార్ లో జిల్లా వ్యాప్తంగా 24 పాఠశాలలు పాల్గొనగా రామన్నపేట క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి రిమ్ షా సదాఫ్ జిల్లా స్థాయి ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి కి ఎంపికైనట్లు జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ ప్రకటించినట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయి సెమినార్ లో ప్రథమ బహుమతి పొందిన విద్యార్థి రిమ్ షా సదాఫ్ ను, గైడ్ టీచర్ పి.మురళిని పాఠశాల ప్రిన్సిపాల్ బి. యాదగిరి, అకాడమిక్ డైరెక్టర్ జె. మణి, పాఠశాల ఉపాధ్యాయులు రషీద్, శ్రీనివాస్, మల్లేష్, అలీం,



ప్రవీణ్, పూనం దాస్, ఉమారాణి, లక్ష్మీదేవీ, మహాలక్ష్మీ, లావణ్య, వినోద, ఫరియా, విజయలక్ష్మీ, కరుణ, శ్రావణి, మమత తదితరులు అభినందించారు.

# జ్ఞానానికి హద్దులు లేవు.. సంపదకు హద్దు ఉండాలి

## రిటైర్డ్ జడ్జి ధరూరి నరసింహచార్యులు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** విద్యార్థులు నిత్య చదువరులై తమ వ్యక్తిగత అభివృద్ధితో పాటు కుటుంబాభివృద్ధి, దేశాభివృద్ధికి కృషి చేయాలని రిటైర్డ్ జడ్జి ధరూరి నరసింహచార్యులు అన్నారు.వివేక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ అధ్యక్షులు తీకుళ్ళ సాయిరెడ్డి అధ్యక్షతన సాయిగౌతమి జూనియర్ కాలేజిలో జరిగిన ప్రతిభావంతుల అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వివేక ఫౌండేషన్ నిస్వార్ధంగా కృషి చేస్తూ జ్ఞాన సముపార్జనకు కృషి చేసిన వారిని అభినందించి, ప్రోత్సహించి వారి ద్వారా మెరుగైన సమాజ నిర్మాణానికి తోడ్పాటు అందిస్తున్న తీకుళ్ళ సాయిరెడ్డి లాంటి సేవకులను సమాజం ఎప్పుడూ గుర్తిస్తూనే ఉంటుందని అన్నారు.జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారం పవిత్ర, ఓయూ నుండి కెమిస్ట్రీ లో డాక్టరేట్ అవార్డు పొందిన దుర్గంపూడి శివలీల,అబాకస్ జాతీయస్థాయి పోటీలలో ద్వితీయ స్థానం పొందిన చిలక శ్రేష్ఠ, ఆన్లైన్ క్విజ్ పోటీలో విజేతగా నిలిచి రక్షణ శాఖ ఆహ్వానం మేరకు ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర్య వేడుకలలో పాల్గొన్న నంద్యాల అనన్యను గుర్తించి వారిని అభినందించి ఆయా రంగాలను ప్రోత్సహించిన వివేకా ఫౌండేషన్ అభినందనీయమైన కార్యక్రమానికి ధన్యవాదాలు తెలిపారు.పిల్లలు చదువుతో పాటుగా పెద్దలు, గురువుల పట్ల సదా విధేయులై ఉండాలని, తద్వారా వారు జ్ఞాన సంపన్నులై ముందుకు వెళ్తారని ఆయన ప్రభోదించారు.విశిష్ట అతిథిగా పాల్గొన్న ప్రముఖ న్యాయవాది జె.శశిధర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థలలో పని చేస్తూ విద్యార్థులకు ఎనలేని సేవలు చేస్తున్న ఉపాధ్యాయులను, మంచి కార్యక్రమం తీసుకున్న వివేక ఫౌండేషన్ ను అభినందించారు.జ్ఞాన సముపార్జనను మించిన సంపద లేదని అన్నారు.నేటి విద్యార్థులే రేపటి దేశ రక్షకులని,నేటి సన్మాన గ్రహీతాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు పయనించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడ్వకేట్ తలమల్ల హస్సేన్, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తీకుళ్ళ శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు శేరి శ్రీనివాస్ రెడ్డి, సాయి గౌతమి ప్రిన్సిపాల్ లక్ష్మయ్య గౌడ్, భగవాన్, ఉపేందర్ రెడ్డి, సుదీర్, నాతాల మన్మధరెడ్డి, జనార్దన్ రెడ్డి, నామల వీరయ్య, ఉపాధ్యాయులు, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ ను సన్మానించిన డాక్టర్ వేమూరి

మునగాల, సెప్టెంబర్ 12(జనంసాక్షి): ఇటీవల తన ఆటోలో ఎక్కిన ఒక వృద్ధ మహిళ బ్యాంకులో తన వద్ద ఉన్న కొంత నగదును డిపాజిట్ చేద్దామని ఒక ప్రయివేటు బ్యాంకు వద్ద దిగి తనతో తెచ్చిన బ్యాగ్ ను ఆటోలో మర్చిపోవడం జరిగిందని, తదుపరి తన ఆటోలో ఇతర ప్రయాణికులను ఎక్కించుకునే క్రమంలో వెనుతిరిగి చూసిన ఆటో డ్రైవర్ సదరు వృద్ధ మహిళ దిగిన బ్యాంకు వద్దకు వెళ్లి ఆమెను గుర్తించి ఆ బ్యాగ్ ను తిరిగి ఆమెకు ఇవ్వడం జరిగిందని, అందులో ఒక లక్ష రూపాయల నగదు రెండున్నర తులాల బంగారం ఆ మహిళకు అప్పచెప్పిన సంఘటన మండల పరిధిలోని నర్సింహాపురంలో శుక్రవారం జరిగింది.ఈ సందర్భంగా డా. వేమూరి సత్యనారాయణ నివాసంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కొల్లూరి వెంకటేశ్వర్లు పని నిమిత్తం గ్రామానికి వచ్చిన సందర్భంగా తమ ఇంటికి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, వెంకటేశ్వర్లు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారని, అలాగే ఇటీవల తన ఆటోలో ఎక్కిన ఒక వృద్ధ మహిళ బ్యాంకులో తన వద్ద ఉన్న కొంత నగదును డిపాజిట్ చేద్దామని ఒక ప్రయివేటు బ్యాంకు వద్ద దిగి తనతో తెచ్చిన బ్యాగ్ ను ఆటోలో మర్చిపోవడం జరిగింది. తదుపరి తన ఆటోలో ఇతర ప్రయాణికులను ఎక్కించుకునే క్రమంలో వెనుతిరిగి చూసిన ఆటో డ్రైవర్ సదరు వృద్ధ మహిళ దిగిన బ్యాంకు వద్దకు వెళ్లి ఆమెను గుర్తించి ఆ బ్యాగ్ ను తిరిగి ఆమెకు ఇవ్వడం జరిగిందని, అందులో ఒక లక్ష రూపాయల నగదు రెండున్నర తులాల బంగారం ఆ మహిళకు అప్పచెప్పి తన నీతి నిజాయితీ నిబద్ధత ను చాటుకున్నారని, నేడు ప్రతి ఒక్కరూ స్వార్థంతో ఇతరులను మోసగించి అక్రమంగా అన్యాయంగా ఆస్తులు సంపాదించుకుంటున్న నేపథ్యంలో మానవతా విలువలకు తిలోదకాలు ఇస్తూ సొంత వారిని నమ్మిన వారిని నట్టేట ముంచే ప్రస్తుత సమాజంలో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్న సామాన్య కుటుంబానికి చెందిన వ్యక్తి అయినా ఇతరుల సొమ్ముకు ఆశపడకుండా తన కష్టంతో సంపాదించిన సొమ్ముతోనే బతకాలన్న వెంకటేశ్వర్లులాంటి వారిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, ఇలాంటి వారిని చూసైనా మిగిలిన వారు మారాలని, ఇలాంటి వారిని గుర్తించి వారికి తగిన తోడ్పాటు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బారి లక్ష్మయ్య, చెర్వుపల్లి లింగయ్య, వీరబోయిన వీరస్వామి, వేముల రామయ్య, బొమ్మ యలమంచయ్య, బుద్ది సాయి, అల్లి వెంకటేష్, తోట గిరి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.





# షేక్ జావీద్ ను అభినందించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

**వేములపల్లి సెప్టెంబర్ 12 (జనంసాక్షి)** ముస్లింవాద సాహిత్యం- సామాజిక వాస్తవికత పై డాక్టర్ కే. చంద్రశేఖర రావు పర్యవేక్షణ లో ఉస్మానియా యూనివర్సిటీ లో పీహెచ్ డి (తెలుగు) పూర్తిచేసి డాక్టరేట్ పట్టా పొందిన వేములపల్లి మండల కేంద్రానికి చెందిన షేక్ జావిద్ ను శుక్రవారం మిర్యాల గూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అభినందించి సన్మానించారు.మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి మండల కేంద్రానికి చెందిన షేక్ జావిద్ (ఓరియంటల్ తెలుగు విభాగం) ఉస్మానియా యూనివర్సిటీ లో పిహెచ్ డీ తెలుగులో ముస్లింవాద సాహిత్యం ,సామాజిక వాస్తవికత అనే అంశంపై డాక్టర్ కే. చంద్రశేఖర రావు స్వీయ పర్యవేక్షణలో పీహెచ్డీ పూర్తి చేశారు. గత నెల 28వ న పీహెచ్ డి పూర్తి అయిన సమాచారాన్ని యూనివర్సిటీ ప్రకటించడం జరిగింది. సెప్టెంబర్ 11 న ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం నుంచి షేక్ జావీద్ పి హెచ్ డీ పట్టా అందుకున్నారు.ఈ సందర్భంగా మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు జావిద్ ను భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, నాయకులు చిర్ర మల్లయ్య యాదవ్, కట్టా మల్లేష్ గౌడ్, దైద జాన్సన్, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, గౌరు శ్రీనివాస్, పవన్, యాదగిరి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



# సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ

**ఆత్మకూర్ ఎస్ సెప్టెంబర్ 12 (జనంసాక్షి)** ఏపూర్ గ్రామంలో స్థానిక అమరవీరుల స్మారక భవన్ లో కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తూ సిపిఎం మండల కార్యదర్శి అవిరె అప్పయ్య గ్రామ కార్యదర్శి సానబోయిన ఉపేందర్ పాల్గొని మాట్లాడుతూ చిన్నతనం నుండే అభ్యుదయ భావాలతో అవినీతికి దోపిడీ పెట్టుబడి సామ్రాజ్యవాద పోకడలకు వ్యతిరేకంగా ముందుండి గల వ్యక్తి పోరాడిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ సీతారాం ఏచూరి గారు అని వారు అన్నారు. SFI కిందిస్థాయి నాయకులు నుండి ఆలిండియా కార్యదర్శి పనిచేస్తూ అనేక విద్యార్థి ఉద్యమాల నిర్మించి సమస్యల పరిష్కార వారధిగా నిలిచారని ఆ రోజున ఇందిరా గాంధీ గారు తీసుకొచ్చిన అకంప్రకటిత ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా సాధించిన ఉద్యమానికి సారధిగా నిలుస్తూ స్వయానా ఇందిరాగాంధీ గారిని రాజీనామా కోరుతూ వారికి వినతిపత్రం అందజేసినటువంటి ధైర్యశాలి ఏచూరి గారు అదే క్రమశిక్షణతో సాధారణ కార్యకర్త నుంచి సిపిఐఎం పార్టీ అఖిలభారత కార్యదర్శి వరకు ఎదిగిన తీరు ఆదర్శనీయం దేశంలో జరుగుతున్నటువంటి ఆర్థిక రంగం గురించి రాజ్యసభ వేదికగా పార్లమెంటు వేదికగా అనేకసార్లు అనేక సూచనలు చేసి ఉత్తమ పార్లమెంట్ సభ్యునిగా నియమితులై నటువంటి ఆదర్శప్రాయాలు అని వారు అన్నారు. ఈ కార్య క్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎరుకల నాగరాజు శాఖ కార్యదర్శి నూకల గిరి ప్రసాద్ రెడ్డి. నాయకులు సానబోయిన శ్రీశైలం, ఆవిరి మల్లయ్య ఎల్లుట్ల లింగయ్య నవిల వెంకన్న నవిల లింగయ్య నవిల మధుసూదన్ షేక్ జానీ మియా తదితరులు పాల్గొన్నారు.



# సీతారాం ఏచూరి ఆశయ సాధనకు కృషి చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య**

**రామన్నపేట, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయ సాధనకు కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య అన్నారు. శుక్రవారం సిపిఎం మండల కార్యాలయంలో సిపిఎం పూర్వ అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పెంటయ్య మాట్లాడుతూ సీతారాం ఏచూరి ప్రపంచ కమ్యూనిస్టు నాయకుల్లో ఒకరిగా పేరుగాంచి ఉత్తమ పార్లమెంటేరియన్ గా చివరిదాకా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజల పక్షాన నిలిచే ప్రజా గొంతుకయ్యారన్నారు. ఎమర్జెన్సీ కాలాన్ని ఎదిరించి విద్యార్థి దశ నుండి ఎరిగి భారత కమ్యూనిస్టు రాజకీయాల్లో కీలక భూమిక పోషించారని అన్నారు. ఆయుధ సంపత్తితో ప్రపంచ దేశాలను భయాందోళనకు గురి చేస్తున్న అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించడమే సీతారాం ఏచూరి కి మనం ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు ఎండి రషీద్ ఆవనగంటి నాగేష్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు శానగొండ రామచంద్రం, పల్లె సత్యం, శాఖా కార్యదర్శులు తాళ్లపల్లి జితేందర్, గుండాల ప్రసాద్, గోగు లింగస్వామి, గట్టు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పుండరీక భక్త సేవా సమాజం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 12(జనం సాక్షి) :** పట్టణ కేంద్రంలో శుక్రవారం శ్రీ పుండరీక భక్త సేవా సమాజం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. స్థానిక అంజనేయస్వామి దేవాలయం నుండి పాండురంగ స్వామి చిత్రపట ఊరేగింపు కోలాహలంగా సాగింది. భజనలు, కోలాట నృత్యాలు, నినాదాలతో పెద్ద సంఖ్యలో భక్తులు ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సభలో యాదగిరిగుట్ట దేవస్థానం ఛైర్మన్ నరసింహ మూర్తి, దేవస్థానం అధికారి డి. భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని పుండరీక భక్త సేవా సమాజం అధ్యక్షులు చిట్టిమల్ల లక్ష్మీనారాయణ నడిపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ పి. శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం రాష్ట్ర అధ్యక్షులు రుద్ర పాండురంగ శాస్త్రి, సభ్యులు పాండాల మహేశ్వర్, బిట్ల చంద్రశేఖర్, వలం దాస్ నారాయణ, మిరియాల లక్ష్మి, ఆడెపు ఎల్లమ్మ, జ్యోతి, బొమ్మ భాగ్యలక్ష్మి, మిరియాల గీత, కురివి స్వాతి, పరిమళ రవీందర్, వింజమూరు జానకి రాముడు, గర్దాస్ నరసింహ, ఆడెపు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్,బీజేపీ లు కలిసి ఆడుతున్న డ్రామా

**సీఎంను కలిసిన పున్నా కైలాష్ నేత**



**మునుగోడు సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** బీఆర్ఎస్,బీజేపీ లు తెలంగాణ రాష్ట్రంలో కలిసి ఆడుతున్న డ్రామా అని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్నా కైలాష్ నేత అన్నారు. శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కైలాష్ మాట్లాడుతూ కామారెడ్డిలో జరగబోవు బిసి గర్జనతో బలహీన వర్గాలకు తగు న్యాయం చేయడానికి కట్టుబడి ఉన్నామని తెలంగాణ సమాజానికి తెలియజేయడానికి ముఖ్య ఉద్దేశం అన్నారు. 42 శాతం బీసీల రిజర్వేషన్ ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని,ప్రతి బిసి నాయకులు మద్దతు ఇవ్వాలని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో కష్టపడి పనిచేసిన వారికి స్థానం ఉంటుందని కలిసికట్టుగా సంపూర్ణ విజయం సాధించాలని,ఇప్పటికీ 65 వేల ఉద్యోగాలు బడుగు బలహీన వర్గాలకు అండదండగా ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చిందని,త్వరలో ఖాళీ ఉన్న ఉద్యోగాలు కూడా భర్తీ చేసి చిత్తశుద్ధిని చాటుకుందని అన్నారు. త్వరలో దసరాకు తీపి కబురు ఉంటుందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను పలు పత్రికలలో రాసిన వ్యాసాలను చూసి సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు.



# సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్స్ నందు ఈ నెల 14న జరిగే సనాతన ధర్మ పరిరక్షణ సమితి పీఠాధిపతులు, మఠాధిపతులు, దేవాలయ ధార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ప్రముఖ యోగా గురువు బీరెల్లి చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం బాలాజి గార్డెన్స్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశం నలుమూలల నుండి మఠాధిపతులు, పీఠాధిపతులు ఈ సమావేశంలో పాల్గొంటారని చెప్పారు. మన సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. సనాతన ధర్మం భారతదేశం యొక్క జీవన విధానమని, మానవ నాగరికతను మన సంస్కృతిని, ధర్మాన్ని తెలియజేస్తుందని తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత పురాతనమైనటువంటి హిందూ ధర్మ పరిరక్షణ కోసం జరుగుతున్నటువంటి ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు మన దేవాలయాల గురించి తెలుసుకోవాలని,పిల్లలకు మన ధర్మం గురించి తెలుపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, సుధాకర్ పివిసి ఎండి మీలామహదేవ్, వెంకటలక్ష్మి హీరో షోరూం ఎండీ రాచర్ల కమలాకర్, తోట శ్యామ్ ప్రసాద్, వామ్ జిల్లా అధ్యక్షులు ఈగ దయాకర్ గుప్త, బోనగిరి శ్యామ్ ప్రసాద్, నాయకులు చల్లమల్ల నరసింహ, సలిగంటి వీరేంద్ర, అర్చకులు ధరూరి రామానుజాచార్యులు, మంత్మూర్తి శంకరమూర్తి,రెంటాల సతీష్ శర్మ, పలువురు యోగా శిక్షకులు,పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

**పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు గోశిక వెంకటేష్**



**రామన్నపేట,సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** చేనేత వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న నేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు గోశిక వెంకటేష్ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. చేనేత కార్మికుల వద్ద నుండి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి వస్త్రాలు కొనుగోలు చేయడం లేదన్నారు. చేనేత మగ్గాల మీద ఆధారపడి జీవించే కార్మికులు చావే శరణ్యంగా భావించి వందకు పైగా కార్మికులు చనిపోయారని అన్నారు. కార్మికులకు పనులు లేక కూరగాయల దుకాణాలు, వాచ్మెన్ లుగా, చిరు ఉద్యోగాలు చేస్తూ జీవనం సాగించే పరిస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులను, అంగన్వాడీ కేంద్రాల్లో నెలలో 8 రోజులు చేనేత వస్త్రాలు ధరించే విధంగా ప్రకటన విడుదల చేయాలన్నారు. వెంటనే పద్మశాలి సహకార సంఘం ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## మండలానికి ఏడుగురు జిపిఓల నియామకం బాధ్యతల స్వీకరణ



**మునగాల, సెప్టెంబర్ 12(జనంసాక్షి):** మండలంలోని రెవెన్యూ గ్రామాల వారిగా నూతనంగా నియామకమైన గ్రామ పాలన అధికారులు(జిపిఓ)లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించినట్లు స్థానిక తహసీల్దార్ సరిత తెలిపారు. మండలానికి ఏడుగురు గ్రామ పాలన అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం నియామకం కాగా వారికి రెవెన్యూ గ్రామాల వారీగా బాధ్యతలు అప్పగించినట్లు ఆమె తెలిపారు. పి పాపయ్య గణపవరం కొక్కిరేణి, ఎస్ కే బాలసైదా మాధవరం నేలమర్రి, వి రవితేజ ఆకుపాముల, పి గోపీనాథ్ బరాఖత్ గూడెం, బి జానకి రాములు మునగాల, డి పద్మ తాడువాయి కలకోవ ఎస్ఎంపేట, ఎం అనంతయ్య రేపాల గ్రామ పాలనఅధికారులుగా బాధ్యతలు స్వీకరించినట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, ఆర్ఐలు రామారావు, మంజుల తదితరులు పాల్గొన్నారు.

**గుర్రంపోడు మండల కేంద్రంలో సెప్టెంబర్ 14వ తేదీన**

# ఉచిత మెగా వైద్య శిబిరం

**గుర్రంపోడు సెప్టెంబర్ 12(జనంసాక్షి )** గుర్రంపోడు మండల కేంద్రంలో గుండె,మెదడు,గ్యాస్ట్రో,లివర్, ఊపిరితిత్తుల ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఈనెల 14వ తేదీ ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో డాక్టర్స్ ఫౌండేషన్ మరియు నల్గొండ రివర్ నిమ్స్ ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు నిమ్స్ ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ వీరారెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉచిత మెగా వైద్య శిబిరంలో ఈసీజీ,బిఎండి, నరాల పరీక్ష,లిఫిడ్ ప్రొఫైల్,షుగర్ పరీక్ష,శరీర నిర్మాణ విశ్లేషణ కండరాల బలం అంచనా పరీక్షలు ఉచితంగా చేస్తామని,సాధారణ రోగులకు మందులు పంపిణీ చేస్తామని ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు వైద్యులు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. గుర్రంపోడు మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గుర్రంపోడు మాజీ సర్పంచ్ మస్రత్ సయ్యద్ మియా,మాజీ ఉప సర్పంచ్ పగిళ్ల లాలయ్య,ఆర్ఎంపీ వైద్యుడు వద్దిరెడ్డి సురేష్ రెడ్డి కోరారు.



# ఈ నెల15,16న డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

**రామన్నపేట, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** తెలంగాణ ఉన్నత విద్యా మండలి ద్వారా డిగ్రీ మొదటి సంవత్సరం లో ప్రవేశాలు కల్పించే దోస్త్ (డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ) చివరి అవకాశం గా మరొక అవకాశాన్ని ప్రకటించిందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రహత్ ఖానం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ఉత్తీర్ణత కలిగి డిగ్రీలో ప్రవేశం పొందని వారికి చివరి అవకాశం ఈనెల 15, 16 తేదీలలో స్పాట్ అడ్మిషన్ నిర్వహించబడుతుందని ఆమె పేర్కొన్నారు. నేరుగా కళాశాలకు వచ్చి అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు. స్పాట్ అడ్మిషన్ కొరకు పదవ తరగతి మెమో, ఇంటర్మీడియట్ మెమో కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రము 01.04.2025 తేదీ తర్వాత తీసుకొని ఉండాలని తెలిపారు. మూడవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు స్టడీ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, పాసుపోర్టు సైజ్ ఫోటో వెంట తీసుకొని రావాలన్నారు.

# టీఎన్జీవోస్ మున్సిపల్ ఫోరం ఏకగ్రీవ ఎన్నిక



**ఖమ్మం, (జనం సాక్షి):** ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ నందు ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ మున్సిపల్ ఫోరం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి, మధిర, వైరా, కల్లూరు, ఏదులాపురం, ఖమ్మం నగర పాలక సంస్థ లలో వివిధ స్థానాలలో పనిచేస్తున్న సభ్యులు పాల్గొన్నారు. సింగిల్ సెట్ నామినేషన్ రావటంతో ఏకగ్రీవంగా మున్సిపల్ ఫోరం ఎన్నికైనట్టు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన టీఎన్జీవోస్ జాయింట్ సెక్రెటరీ తాళ్లూరి శ్రీకాంత్ ప్రకటించారు. ఎన్నిక అనంతరం జరిగిన కార్యక్రమానికి టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్ లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లా డుతూ, మున్సిపల్ ఫోరం ఎన్నికలు ఏకగ్రీవంగా జరగటం సంతోషంగా ఉందని, అందరూ ఐక్యంగా ఉంటూ సభ్యుల సమస్యల పట్ల స్పంది స్తూ, వారికి చేదోడు వాదోడుగా ఉండాలని, ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ ఎల్లప్పుడు మీకు అండగా ఉంటారని చెప్పారు. టీఎన్జీవోస్ కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ, మున్సిపల్ ఉద్యోగులకు అనేక రకాల ఒత్తిడిలు, సమస్యలు వస్తుంటాయని, ప్రజలకు మంచి సేవలు అందిస్తూ, మున్సిపల్ ఉద్యోగులకు కూడా నూతన ఫోరం అండగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అసోసియేటెడ్ ప్రెసిడెంట్ కొమరగిరి దుర్గాప్రసాద్, టీఎన్జీవోస్ సెంట్రల్ కార్యదర్శి జెడ్. ఎస్. జైపాల్, టిఎన్జీవోస్ వైస్ ప్రెసిడెంట్లు యర్రా రమేష్, లలిత కుమారి, టిఎన్జీవోస్ నగర శాఖ అధ్యక్షులు ప్రభాకర చారి,రుక్మారావు, టీఎన్జీవోస్ నాయకులు దిలీప్ తదితరులు పాల్గొన్నారు. నూతన మునిసిపల్ ఫోరం బాధ్యులుగా ఈ క్రింది వారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అధ్యక్షులుగా ఏ.సుధాకర్, అసోసియేటెడ్ అధ్యక్షులుగా ఈ.ఉదయ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్లు గా ఎం.శ్రీనివాస్, కె.లింగయ్య, జె. నాగరాజు,జె.సూచిత, సెక్రెటరీగా జి. శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీలుగా ఎం.సాంబయ్య, సిహెచ్. శ్రీనివాస్, జె.రాం బాయి, ఏ.ప్రేమ్ కుమార్ రెడ్డి, ట్రెజరర్ గా బి.నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా బి.సుధీర్, పబ్లిసిటీ సెక్రెటరీ గా కె.శ్రీకాంత్, స్పోర్ట్స్ సెక్రటరీ గా అవినాష్, ఆఫీస్ సెక్రటరీ గా కే.హేమనాథ్ సాయి, కార్యవర్గ సభ్యులుగా ఎం.ప్రవీణ్ కుమార్, పి.రజిని, కృష్ణకుమారి, కవిత, అనురాధ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



## ఘనంగా కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి...

**పెనుబల్లి, సెప్టెంబర్ 12(జనం సాక్షి)**

సిపిఎం,సిఐటియు, మండల కమిటీల ఆధ్వర్యంలో పెనుబల్లి మండల కేంద్రం వి ఎంబంజర్ లో శుక్రవారం అఖిల భారత మాజీ ప్రధాన కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు, సిపిఎం మండల కార్యదర్శి గాయం. తిరుపతిరావుఆయన చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళు లర్పించారు. సిపిఎం మండల కమిటీ సభ్యుడు తడికమల్ల చిరంజీవి అధ్యక్షతన జరిగిన సభలో విఠల్రావు మాట్లాడుతూ, కార్మిక వర్గం, పేద రైతుల కోసం, విద్యార్థి ఉద్యమ నాయకుడిగా, చట్టాల రూపకల్పంలో తన మార్కు వేసుకున్న కామ్రేడ్ సీతారాం ఏచూరి కి, ఘనమైన నివాళులు అర్పించడం అంటే పేద ప్రజల సమస్యల పైన పోరాటాలు చేయటమేఅని అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు నల్లమల్ల అరుణ ప్రతాప్, చలమాల నరసింహారావు, భుఖ్య ప్రసాద్, చిట్టి మోదుల కృష్ణ, సిఐటియు నాయకులు మిద్దెస్వామి, అంబోజు బుడ్డియ్య, మల్లెల వెంకటేశ్వరరావు, తేజావత్ రాములు, తదితరులు పాల్గొని పూలతో ఘనంగా నివాళి అర్పించారు.

## అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్ల సీజ్

**పెన్ పహాడ్ సెప్టెంబర్ 12 (జనం సాక్షి):** అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుబడి చేసి శుక్రవారం సీజ్ చేసినట్లు ఎస్సై కాస్తాల గోపికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా దొసపహాడ్ గ్రామ శివారులో TS 05UD 9406 ásY,TS05UF 2495 స్వరాజ్ రెండు ట్రాక్టర్లను గుర్తించడం జరిగిందని ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా మూసీ నది నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు గుర్తించి పట్టుకొని చేసి కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వాల్లా చట్టం ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు..

## నకిలీ స్టాంపులతో భూ వివాదం, పోలీసులకు ఫిర్యాదు

**టేకులపల్లి, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** తాతల నాటి నుండి వారసత్వంగా సంక్రమించిన తమ భూమిని ఆక్రమించుకోవాలనే ఉద్దేశంతో నకిలీ స్టాంపు పేపర్లను మోసపూరితంగా సృష్టించారని, ఆ వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శుక్రవారం బోడు పోలీస్స్టేషన్లో రేగల్ల గ్రామం, లక్ష్మీదేవిపల్లి మండలానికి చెందిన సోమరాజు వెంకట రాజా రాంప్రసాద్ ఫిర్యాదు చేశారు. టేకులపల్లి మండలం, సంపత్ నగర్ గ్రామం, గంగారం రెవెన్యూ పరిధిలో ఉన్న 70 ఎకరాల భూమి, సర్వే నెంబర్. 303/2/157, లో ఉన్న భూమిని ఆక్రమించుకోవాలనే ఉద్దేశంతో, నకిలీ స్టాంపు పేపర్లను మోసపూరితంగా సృష్టించిన 1) మాలోత్ నాగలక్ష్మి , 2) భూక్యా భావ్ సింగ్, 3) గూగులోత్ సక్కుబాయి, 4) మాలోత్ బలరాం, 5) మెట్ట వెంకటేశ్వర్లు, 6) ఏలూరు కోటేశ్వరరావు, 7) కోరం చిట్టి బాబు లపై ఫిర్యాదు చేశారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు బోడు పోలీసులు తెలిపారు.



### ప్రభుత్వ పాఠశాలకు

# కంప్యూటర్లు వితరణ

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 12:(జనంసాక్షి)**

ఖమ్మం రూరల్ మండలంలోని ఎం. వెంకటాయపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శుక్రవారం ఖమ్మం ఐడిబిఐ బ్రాంచ్ రూ.2 లక్షల విలువైన కంప్యూటర్లు, ఫ్యాన్లను ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ కృష్ణ ప్రసాద్, సూర్యాపేట బ్రాంచ్ మేనేజర్ నాగరాజు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీడీఓ శ్రీదేవి, ఎంఈఓ శ్రీనివాస్ హాజరయ్యారు. తొలుత పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ లెర్నింగ్ ల్యాబ్‌ను వారు ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలన్నారు.పాఠశాల పురోభివృద్ధికి గ్రామ, ఇతర ప్రముఖులు పూనుకోవడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో పాఠశాల అభివృద్ధికి ఎలాంటి సహకారం అందించడానికైనా తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి మంచి ఫలితాలను రాబట్టాలని, తద్వారా తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐడిబిఐ సిబ్బంది వెంకన్న, శివ, రమేశ్, వెంకట్, గ్రామ పెద్దలు మందటి వెంకటరమణ, మద్దెల నాగయ్య, నాగేశ్వరరావు, పాఠశాల హెచ్ఎం డివిఎన్ ప్రసాద్, ఇంచార్జ్ హెచ్ఎం జీ. శ్రీనివాసరావు,ఏపీఓ శ్రీదేవి,పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి, ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా రోడ్లు.. ప్రయాణం చేసేది ఎలా.?

### నగరంలో అస్తవ్యస్తంగా ఉన్న సిసి,బీటీ రోడ్లు, లింక్ రోడ్లకు నిధులు కేటాయించి పూర్తి చేయాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న.నాగేశ్వరరావు
- సంబాని నగర్ బోర్డు నుండి అల్లిపురం వరకు బీటీ రోడ్డును,పరిమిమొక్కల కాలనీ నుండి బోనకల్ వెళ్ళే సీసీ రోడ్డును నిర్మించాలని.
- సిపిఎం వన్ టౌన్, అర్బన్ మండల కమిటీల ఆధ్వర్యంలో భారీ పాదయాత్ర
- మంత్రి,కమిషనర్,జిల్లా ఉన్నత అధికారులు స్పందించాలి..

**ఖమ్మం(జనంసాక్షి):** ఖమ్మం నగరంలో సీసీ,బీటీ లింక్ రోడ్ల నిర్మాణం అస్తవ్యస్తంగా తయారైందని,నిధులు లేక రోడ్ల నిర్మాణం పనులు పెండింగ్ లో ఉండటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పెండింగ్ బిల్లులను అధిక నిధులు కేటాయించాలని, మంత్రి, కమిషనర్,జిల్లా ఉన్నత అధికారులు స్పందించాలని సిపిఎం జిల్లా,డివిజన్ కార్యదర్శులు నున్న.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక సంబాని నగర్ బోర్డు నుండి అల్లిపురం వరకు బీటీ రోడ్డును, పరిమిమొక్కల కాలనీ నుండి బోనకల్ వెళ్ళే సీసీ రోడ్డును నిర్మించాలని సిపిఎం వన్ టౌన్, అర్బన్ మండల కమిటీల ఆధ్వర్యంలో భారీ పాదయాత్రను నిర్వహించడం జరిగింది.ఈ పాదయాత్రలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.పాదయాత్ర ముగింపు సభ సిపిఎం వన్ టౌన్,అర్బన్ మండలాల కార్యదర్శులు షేక్.నాగుల్ మీరా, బత్తినేని.ఉపేందర్ ల అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సభలో నున్నా మాట్లాడుతూ ఖమ్మం నగరం విస్తరణకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్ స్మార్ట్ సిటీ మహా నగరంగా మారుస్తామని చెప్తున్న ప్రభుత్వం, లింక్ రోడ్ల నిర్మాణాలను చెప్పాటడం లేదని వారు అన్నారు.ప్రధానంగా సంబాని నగర్ బోర్డు నుండి అల్లిపురం వరకు రోడ్డు దారుణంగా ఉందని, పరిమిమొక్కల కాలనీ నుండి బోనకల్ వెళ్ళే రోడ్డు గుంటలతో నిండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే నగర విస్తరణ ప్రజల సౌకర్యార్థం లింక్ రోడ్లకు సీసీ,బిటి రోడ్లను నిర్మించాలని వారు డిమాండ్ చేశారు.మంత్రి,కమిషనర్,జిల్లా ఉన్నత అధికారులు స్పందించి ఖమ్మం నగరంలో సీసీ,బీటీ లింక్ రోడ్ల నిర్మాణం అస్తవ్యస్తంగా తయారైందని,నిధులు లేక రోడ్ల నిర్మాణం పనులు పెండింగ్ లో ఉండటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పెండింగ్ బిల్లులను అధిక నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఏ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా.శ్రీనివాసరావు,జిల్లా కమిటీ సభ్యులు యం.ఏ.జబ్బర్,షేక్.మీరా,సిపిఎం వన్ టౌన్, అర్బన్ మండలాల నాయకులు షేక్.బేగం, భాగం.అజిత, ఎర్రబోయిన.గోవిందరావు, ఉపేందర్, అంబడిపూడి.సుధాకర్, కూరపాటి.శ్రీను, రావులపాటి.నాగరాజు, దాసరి.నాగేశ్వరరావు, షేక్.సత్తార్,పాషా, జాన్ బీ,ఫరిధా, శ్యామలమ్మ, మొరిమేకల.వెంకన్న, మంగయ్య, తీగలా.వెంకటేశ్వర్లు, ఏ.లింగయ్యా, గుండె.వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వినోబా భావే జయంతి వేడుకలు

## పేదలకు భూములు పంచిన ఘనత కాంగ్రెస్ దే

**భూదాన్ పోచంపల్లి సెప్టెంబర్ 11 (జనంసాక్షి):**
భూదానోద్యమ పితామహుడు ఆచార్య వినోబా భావే 130వ జయంతిని గురువారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని వినోబా భావే మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రథమ భూదాత వెదిరె రామచంద్రారెడ్డి, వినోబా భావే కాంస్య విగ్రహాలకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, గాంధీ గ్లోబల్ చైర్మెన్ గున్నా రాజేందర్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో భూదాన్ భూములన్ని తమ కుటుంబ సభ్యులకు అమ్ముకొని భూదాన్ బోర్డు లేకుండా చేసి పేదల కడుపు కొట్టారని అన్నారు.గతంలో పేదలకు భూములు పంచిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనాని, భూదానోద్యమం పేరుతో దేశవ్యాప్తంగా 43 లక్షల పేదలకు భూములు పంచారని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి భువనగిరి జిల్లా పై అమితమైన ప్రేమ ఉందని ఇప్పటికే మూసి ప్రక్షాళన,



అభివృద్ధిపై దృష్టి సారించినట్లు తెలిపారు. ఏప్రిల్ 18వ తేదీన సీఎం రేవంత్ రెడ్డిని పోచంపల్లికి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తడక వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూదన్ రెడ్డి, నాయకులు సామ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు లేని భారత్ నిర్మాణమే లక్ష్యం ఎయిడ్ సంస్థ

## యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ

**పెన్ పహాడ్ సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :**
బాల్య వివాహల నిరోధక చట్టం 2006 ప్రకారం భారత దేశంలో బాల్యవివాహలు లేని భారత్ గా నిర్మించడమే లక్ష్యంగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రెటెడ్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ పనిచేస్తుందని కమ్యూటీ సోషల్ మొబ్లైజర్ వగ్గు సోమన్న అన్నారు శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మసీద్, అష్టలక్ష్మీ దేవస్థానంలో భక్తులకు అవగహన కల్పించి వారిచేత ప్రతీజ్ఞ చేయించి మాట్లాడారు అమ్మాయికి18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాల లోపు వివాహం జరిపించడం నేరమని అలాంటి వాటిని ప్రోత్సహించిన వారికి చట్టరీత్యా 2 సంవత్సరాల జైలు




శిక్ష,లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. బాల్య వివాహాలు జరుగుతున్నాయని తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన నెంబర్ 1098 కు సమాచారం అందించాలని కోరారు ఈ కార్యక్రమంల పురోహితులు శివకృష్ణశర్మ, మౌలానా ముత్తి సాబ్, కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్స్ జి వెంకటేష్, పి ఎలేందర్, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు...

## ఎన్నికల్లో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి

- ఎమ్మార్పీఎస్,ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల నాయకులు డిమాండ్
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన

**చింతలపాలెం (జనంసాక్షి)**
మండల అధ్యక్షుడు గొల్లపూడి రాకేష్ కుమార్ మాదిగ -చింతలపాలెం మండలంకాంగ్రెస్ ప్రభుత్వం ఆసరా ఫించన్ లబ్ధిదారులకు, వికలాంగులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఫించన్లు అమలు చేయాలని ఎమ్మార్పీఎస్,ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున తహసీల్దార్ కార్యాలయం ను ఫించన్ లబ్ధిదారులతో ముట్టడి చేసి, తహసీల్దార్ సురేందర్ రెడ్డి కి వినతి అందజేయడం జరిగింది.సుమారు ఇరవై నెలలు గడుస్తున్న ఇంతవరకు ఫించన్లు ఇవ్వకపోవడం సరికాదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వీలైనంత త్వరగా ఫించన్లు పెంచి లబ్ధిదారులకు ఇవ్వకపోతే రాష్ట్ర ప్రభుత్వంపై మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమం ఉధృతం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల నాయకులు బాల చంద్రుడు, యేసు, గోపి, సైదులు, విజయ్, రవీందర్,శంబయ్య,వృద్ధులు,వికలాంగులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం

## కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి

**కోదాడ, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):**
కోదాడ, హుజూర్నగర్ పోలీస్ డివిజన్ పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠినమైన సెక్షన్ల కింద కేసు నమోదు చేసి చట్ట పరిధిలో శిక్షించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామని కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా ఎస్పీ కె .నరసింహ ఆదేశాల మేరకు శుక్రవారం కోదాడ డి.ఎస్పి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. ఆంధ్ర- తెలంగాణ బోర్డర్ నుండి అక్రమంగా ఇసుక లారీలతో గాని,ట్రాక్టర్లో గాని తరలిస్తే ఆయా వాహనాలను సీజ్ చేసి అటు మైనింగ్ అధికారులకు, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ల ద్వారా తనిఖీ చేపించి కోర్టుకు పంపి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కోదాడ హుజూర్నగర్ పరిధిలో ఎక్కడైనా పేకాట లేదా ఇతర జూద క్రీడలు ఎవరైనా నిర్వహించిన ఆడిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకొని కోర్టు కేసులతోపాటు మళ్లీ అటువంటి నేరాలు చేయకుండా ఎగ్జిక్యూటివ్ మెజి స్ట్రేట్ ముందు బైండ్ ఓవర్ కేసులు కూడా పెట్టడం జరుగుతుందని తెలిపారు. పశువులను కబేలాలకు తరలించేందుకు అక్రమంగా రవాణా చేసి వారిపై వారికి సహకరించే వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతుల వ్యవసాయం పేరుతో కొంతమంది ఇటు వంటి దందా చేసే వారిపై ఇప్పటికే చర్యలు తీసుకున్న ఇకపై కూడా ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా గంజాయి పేకాట పశువుల అక్రమ రవాణా ఇసుక అక్రమ రవాణా వంటి అక్రమ వ్యవహారాలు చేస్తున్నట్లయితే మా



దృష్టికి తీసుకురావాలని కోరారు.. దీని కొరకు డిఎస్పి ఆఫీస్ కార్యాలయం నెంబర్ (8790207855) ఏర్పాటు చేయడం జరిగిందని, సూర్యాపేట జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ (8712686057) లేదా 100 డయల్ ద్వారా సమాచారాన్ని ఇవ్వాల్సిందిగా కోరారు..



# బ్యాంకు ఉద్యోగి ప్రశాంత్ కు బదిలీ వీడ్కోలు సన్మానం

## నాలుగున్నర సంవత్సరాలుగా స్థానిక తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకు లో సేవలందించిన ప్రశాంత్

బ్యాంకు క్యాషియర్ ను సన్మానిస్తున్న మేనేజర్ ప్రమోద్

**పెన్ పహాడ్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :**
మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో మండల ప్రజలకు క్యాషియర్ గా సేవలందించి బదిలీపై వెళ్తున్న బ్యాంకు ఉద్యోగి దమ్మ ప్రశాంత్ ను శుక్రవారం బ్యాంకు మేనేజర్ సురుగురు ప్రమోద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ప్రశాంత్ 2021 నుండి గత నాలుగున్నర సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందించి నిజామాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కడ సేవలందించిన ప్రజల మన్ననలు పొందాలని అదేవిధంగా ప్రశాంత్ కూడా అక్కడ ప్రజలకు ఉత్తమ సేవలందించి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. అంతకుముందు ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ పాముల రవి, అసిస్టెంట్ ప్రాజెక్టు అంజయ్య, ఎమ్మెస్ అకౌంటెంట్ స్వరూప, సిబ్బంది బొడ్డుపల్లి సైదులు, బ్యాంకు మిత్ర ఒగ్గు సుధా సోమన్న, వివోఏలు చనగాని మమత, వెన్న సరిత, జయమ్మ, గ్రామ ప్రజలు నునావత్ విజయ్ ,జగదీశ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉప ఎన్నికలు రావడం ఖాయం

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి**

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ఫిరాయింపు ఎమ్మెల్యేలను ఎవరూ కాపాడలేరని, వాళ్లను డిస్ క్వాలిఫై చేయడం, ఉప ఎన్నికలు రావడం ఖాయమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఫిరాయింపు ఎమ్మెల్యేలపై జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల సమాధానాలు చాలా బలహీనంగా ఉన్నాయని, స్పీకర్ కు సమాధానంలో పార్టీ మారలేదని చెప్పడం, సీఎం రేవంత్ రెడ్డిని కలిసింది కేవలం నియోజకవర్గ అభివృద్ధి కోసమే అంటే నమ్ముతారా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి కప్పింది పార్టీ జెండా కాదని, జాతీయ జెండా అని చెప్పడం సరి కాదన్నారు. కెసిఆర్ పై నమ్మకమున్నప్పుడు నోటీసులు వచ్చినప్పుడు కేసీఆర్ దగ్గరకే రావాలి కానీ సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి ఎందుకు వెళ్లారో సరైన సమాధానం చెబుతారా అని అడిగారు. ఇచ్చిన గడువులోపు స్పీకర్ కు సమాధానం ఇస్తామని చెప్పారు. ఎవరో కాపాడుతారు అనుకుంటే అది వారి తెలివి తక్కువ తనమేనని అన్నారు. ఉప ఎన్నికలు రావడం ఖాయమన్నారు.



# నికార్సైన కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ ఏచూరి సీతారాం

## సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ

ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రుణపంగ

**పెన్ పహాడ్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) ;**
సీపీఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి నికార్సైన కమ్యూనిస్టు నాయకుడని ఆయన ఆశయాలను సాధించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన వర్ధంతి సందర్భంగా మండలంలోని లింగాల గ్రామంలో సిపిఎం పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో కమ్యూనిజం వేగంగా విస్తరిస్తుందని భవిష్యత్ మొత్తం మనదేనని పేర్కొన్నారు. దేశంలో విపరీతంగా పెరిగిపోతున్న కుల, మత రాజకీయాలపై పోరాడాల్సిన అవసరముందన్నారు. ఏచూరి ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రణపంగ బుచ్చి రాములు, సీనియర్ నాయకులు ఎస్కే అబ్రహం, లోడంగి మధు, సుజాత, అనిలు, ప్రేమ, శీను తదితరులు పాల్గొన్నారు.